Reg No. 1118

విడిపత్రిక అణన్నర.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ఫ్యాక్టరీ మధురోడు తిరుచినాపల్లి
కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి
చంద్రా క్వాలిటి వజ్రములు
ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి
అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును.
నమ్మకమైన సీల్‌లాట్లు
నోటి.కె.శ్రీరాములు శెట్టి M.S.కృష్ణమూర్తి శెట్టి
ప్రొప్రయిటర్లు
N.ఆదినారాయణ శెట్టి M.రంగరాజులు నాయుడు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 5-7-1944, No 82

చందా వివరాలు

ఆదివారం వారపత్రిక

సంవత్సర చందా	రు 9-12-0—	అర్ధసంవత్సరం చందా	రు 5-0-0
దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి—		ఆదివారం సంచికగాక—	
సంవత్సరానికి	రు 36-0-0	సంవత్సరానికి	రు 28-0-0
అర్ధసంవత్సరం	18-8-0	ఆరుమాసాలకు	14-8-0
నెలకు	3-4-0	నెలకు	2-8-0

ఛెర్బోర్గ్ పశ్చిమకోస్తాలో అమెరికన్ విజృంభణ

20 మైళ్లరంగంలో దక్షిణదిశగా మిత్రపురోగమనం

సర్వబలాలతో పెద్దదాడికి రోమెల్ సంసిద్ధత

లండను, జూలై 3 : ఛెర్బోర్గ్ ద్వీపకల్ప పశ్చిమ కోస్తా పొడుగునా దక్షిణ దిశగా రోనుకు రావడానికి అమెరికనుసేనలు ఈ ఉదయము 5-30 గంటలకు విజృంభించిన పని నార్మండీ నుంచి ఒక అమెరికను రేడియో ప్రకటన కర్త తెలియజేశాడు.

ప్రస్తుతం అమెరికనుసేనలు 20 మైళ్ల వెడల్పును మించిన యుద్ధరంగంలో ఈ కొత్త విజృంభణను ప్రారంభించినవని అమెరికను ప్రథమ సైన్యంలోవున్న రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ అమెరికనుసేనలు ఇప్పటికే దక్షిణదిశగా రెండున్నర మైళ్లవరకు ముందుకు చొచ్చుకు పోగలిగినవని 'సుప్రీమ్' కార్యాలయంలోని రాయిటరు విలేఖరి ప్రకటన. పాంట్ లాబీకి దక్షిణంగా ఐదు మైళ్లలో వున్న సెయింట్ జోరీ అనే గ్రామము అమెరికనుసేనల వశమైంది.

ఈ కొత్త ముట్టడి రోజంతా సక్రమంగానే సాగిందనీ, ఒకటిన్నర మైలు మొదలు మూడు మైళ్ళ వరకు అమెరికనుసేనలు పురోగమించ గలిగినవనీ, లాహే డ్యూప్యూట్ ఇప్పుడు మూడు మైళ్ళదూరంలో కూడా లేదనీ అమెరికను రేడియో ప్రకటన కర్త తెలియజేశాడు.

ఓడాన్‌వద్ద ఫిరంగి, కాల్పుల, టాంకుదళాలతో మార్షల్ రోమెల్ పెద్దదాడికి సంసిద్ధపడుతున్నాడు.

సీనా మిత్రసేనల వశం

అమెరికా యుద్ధ కార్యదర్శి ఇటలీ విచ్చేసెను

ఇటలీ, జూలై 3. సీనా పట్టణం మిత్ర సేనల వశమైంది ఇది ఫ్లోరెన్సు నగరమునకు 31 మైళ్ల దూరంలో దక్షిణంగా ఉంది.

బ్రిటిషు అష్టమసైన్యం ఓరియానో అను పట్టణమును ఆక్రమించింది.

ట్రాసిమీనో సరస్సుకు తూర్పువైపు నుండియు పడమటివైపునుండి కూడా జర్మనులు తరిమివేయబడిరి.

బ్రిటిషు అష్టమసైన్యం యీ సరస్సుకు పశ్చిమంగా పురోగమించి (1) సీనాలుంగా (2) ఫోజానో అను పట్టణములను పట్టుకొనెను. ఇప్పుడీ అష్టమసైన్యం కొర్టోనాకు దక్షిణంగా 4 మైళ్లదూరంలో ఉంది. ట్రాసిమెనో సరస్సుకు తూర్పువైపున పోరాడు

2 వ పేజీ చూడుడు

'బ్రిటిష్ ప్రభుత్వపు ఏజంటే జిన్నా!'

అహరార్ సభలో ప్రసంగం

లాహోర్, జూలై 3 : జిన్నా బ్రిటిషు ప్రభుత్వపు ఏజంటు, హిందువులలో ముస్లిములలో కలతలకు కారకు డతడేనని నిరూపించి, ముస్లింలీగేతరసంస్థలు నిర్మూలింపబడునని అతడుచేసిన సవాల్ అందుకుని అహరార్లందరు దానికి సమాధాన మీయవలెనని నేడు లాహోరుమండల అహరార్ సభాధ్యక్షోపన్యాసంలో మాజీ కలకత్తా మేయర్ షయ్యద్ బద్రూద్ దూజాగారు ప్రకటించారు. పాకిస్తాన్ మాయావాదజాలంలోపడి మోసపోయిన ముస్లిములు నేడు ముస్లింలీగ్ కపటనాటకాన్ని గ్రహింప నారంభించినారని ఆయన తెలియజేశారు.

మిత్రశ్రేణి విస్తరణ

అమెరికన్ సేనల వశమైన సెయింట్ జోర్స్ అనేగ్రామానికీ, లాహే డ్యూప్యూట్‌కు మధ్య పశ్చిమదిశగా మంచి రోడ్డు వున్నది. పేరీర్స్‌కు కాంటాన్సెస్‌కు మధ్యకూడా మరొకరోడ్డు మంచిదేవున్నది. అమెరికన్ సేనల కొత్తవిజృంభణ ఫలితంగా మిత్రశ్రేణి ప్రస్తుతం పశ్చిమకోస్తాలోని సెయింటులో డోర్వీల్లీ మొదలుపశ్చిమంగావున్న కాలెంటాన్ వరకు విస్తరించింది.

అమెరికను సేనలు ఈ ఉదయం (3 వ తేదీ) ప్రారంభించిన కొత్తముట్టడికి ప్రాధాన్యం వున్నదని 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు. ఛెర్బోర్గు ద్వీపకల్పాన్ని ఆక్రమించిన అమెరికన్ సేనలే దక్షిణదిశకు తిరిగి ఈ ముట్టడి సాగిస్తున్నవి. గ్రేయన్ విల్లీకి రెండుమైళ్లు పశ్చిమంగా వున్న బ్రెయీ ఫిల్లీ అనే గ్రామాన్ని మిత్రగస్తీదళాలు ఆక్రమించినవి. అక్కడ జర్మను సేనలు లేనే లేవు.

సెయింటులో మొదలు కాలెంటాన్‌వరకు కూడా యుద్ధసంచలనం తిరిగి ఏర్పడినట్లు తెలుస్తున్నది.

ఓడాన్ నదీ ప్రాంతంలోని గ్రావుస్ అనే గ్రామదక్షిణభాగాన్ని జర్మనులు రక్షిస్తున్నారని గస్తీదళాలు తెలుపుతున్నవి. ఫ్రాంటెయిన్ గ్రామాన్ని ఆక్రమించి మిత్రసేనలు దక్షిణంగా ఒకమైలు పురోగమించినది. ఓడాన్‌నది వద్దవున్న శత్రులక్ష్యాలపై మిత్రనౌకలు గత 24 గంటలలో తీవ్రమైన కాల్పులు జరిపినవి

కొత్తముట్టడి లక్ష్యాలు

ఛెర్బోర్గు ద్వీపకల్ప పశ్చిమకోసామీదుగా అమెరికనుసేనలు అతిపట్టుదలతో నెట్టుకుపోతున్నవి. యిది శకటదళాలు పోరాడడానికి అనువైన ప్రాంతంకాదు. ఇక్కడ రెండు కొండలు జర్మనుల చేతులలో వున్నవి. లాహే డ్యూప్యూట్‌ను పట్టుకోవడమే అమెరికను సేనల లక్ష్యమై వుంటుంది. సెయింట్ జోర్స్‌కు పశ్చిమంగా ఐదుమైళ్లలో వున్నది. లాహే రైల్వే జంక్షను 77-వ, 91-వ, 243-వ జర్మను కాల్బలదళాలు, 17-వ స్టార్ ట్రూప్ పాంజెర్ దళము, 3-వ పారషూట్ దళము అమెరికనులను ప్రతిఘటిస్తున్నవి.

రోమెల్ సంసిద్ధత

ఎవెర్సీని ఇప్పటికి అనేక రోజులనుంచీ కంటిమీద రెప్పవాల్చకుండా రక్షిస్తున్న బ్రిటిషు సైనికబలాన్ని జనరల్ మాంట్‌గోమెరీ తిరిగి ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది.

'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ఇలావ్రాస్తున్నాడు: ఓడాన్ నదివద్ద ఎవెర్సీ ప్రాంతంలో నిన్న

(2-వ పేజీ చూడుడు)

రెక్కల బాంబులు

దక్షిణ ఇంగ్లాండుపై తరుచువస్తున్నవి

లండను, జూలై 3 : జర్మను స్వయంగమ విమానాలు (రెక్కల బాంబులు) ఈ రోజు కూడా తరుచు దక్షిణ ఇంగ్లాండుపైకి వచ్చినవి. ఇద్దరు బ్రిటిషు వైమానికులు ఒకేఒక దెబ్బలో మూడు స్వయంగమ విమానాలను నాశనం చేశారు.

భారతవిద్యార్థి మరణం

లండను, జూలై 3 : జర్మనీ రెక్కల బాంబుపడి దక్షిణ ఇంగ్లండులో భారతీయవిద్యార్థి రాజుమరణించాడు. ఇతడు యిటీవలనే బి. ఎస్. సి (ఎకనమిక్స్) పరీక్షకుకూర్చున్నాడు. పరీక్షలఫలితం కోసం యెదురుచూస్తున్న సమయంలో యీ ప్రమాదం సంభవించింది. ఇతడు యిదివరకు మద్రాసు యూనివర్సిటీలో విద్యనభ్యసించాడు. విద్యార్థుల క్లబ్బులో ఇతడు అతిగజాకీగా వుండేవాడు. ఆటలలో అందెవేసినచెయ్యి. విద్యార్థిలోకంలో ఇతడికి అనేకమంది మిత్రులున్నారు. రాజు జ్ఞాపకార్థం క్లబ్బులో "మిడ్ సమ్మర్ డాన్స్" వేడుకకు ఒకరోజు విరమించి మిగతా సభ్యులు తను సానుభూతిని కనబరిచారు.

వైట్ రష్యా రాజధాని నగరం సోవియట్ వశం


ఫిన్లాండ్
కోత్లాస్
పెట్సికిలాక్కి
విధానియా
మిన్స్క్
స్మోలెన్స్క్
బ్రెస్ట్ లిటోవస్క్
లుబ్లిన్
లాంబ్లిన్
గోమెల్
చెర్నిగావ్
కార్కోవ్
జిటోమీర్
జిటోమీర్
బ్రూస్కీ
కీవ్
జిటోమీర్
జిటోమీర్
జిటోమీర

బోదవ్యాధికి

ఇంతవరకు సరియైన కుదిరికలేనందున రోగులు నిరాశులై యున్నారు తత్ఫలమును బాగుచేసి, కుదుర్పు నొక నూతనవైద్యుడు చే ఈవ్యాధిని పూర్తిగా కుదుర్చగలుగుచున్నాము. ఇంతవరకు 5 సం॥లలోపు కేసులువారు మిగులకుండ కుదుర్చబడినవి.

ఖండవల్లి రాజారావు,
శ్రీ రమణనైద్యాలయము,
వేణుగోపాలస్వామిపీఠి, నిడదవోలు.

మిషనరీ అస్తుకమునకు

1. ఒకలోకోమైపు స్టీమ్‌షిప్ యిలర్ N.H.P. 16 పవరు మంచి కండిషనులో నున్నది.
2. ఒకలోకోమైపు స్టీమ్‌షిప్ యిలర్ N.H.P. 12 పవరు మంచి కండిషనులో నున్నది.
3. మ్యూల్ యింజను N.H.P. 8 పవరుమంచి కండిషనులో వున్నది.

(సం) అనిశెట్టి కోటిలింగం,
వైస్ చైర్మెన్. నర్సారావుపేట.

ప్రకటన

గోలకొండ రామచంద్రనాయుడు గారు (మనుస్వామినాయుడు గారికొడుకు) చనిపోయినారు. వారి ఆస్తికి వారి పోషకుడు లక్ష్మీపతి, తమ్మునికొడుకు కామేశ్వర్ హక్కుదారులై యున్నారు. చనిపోయినవారి ఆస్తి అడ్డికుగాని, తాకట్టుగాని, అమ్మకముగ గాని తీసికొనువారు నష్టపడగలరు.

లక్ష్మీపతి,
నాగిలాపురం.

కెండరు నోటీసు

కాకినాడ రేవులో "పాతగ్రోయిన్సు (సముద్రపు ఒడ్డుకోసుకు రాకుండవుండు అడ్డుగట్టను) తిరిగి నిర్మించు" పనికి కెండర్లు బొంబాయి మ్యూచువల్ బిల్డింగ్స్ట్రక్షన్ వర్ అంతస్తు, ఎస్ప్లనేడు, మద్రాసులో నున్న తమ ఆఫీసులో ప్రెసిడెన్సీ పోర్టు ఆఫీసు గారిచే ది 24-7-44 సాయంత్రం 3 గంటల వరకు తీసికొనబడును. కెండరు డాక్యుమెంట్లు సెట్టు 1-కి రు. 5/-ల వలకు పై ఆఫీసువద్ద దొరకగలవు.

కట్టవలసిన కెండరు డిపాజిటు
(ఎర్నెస్టుమనీ) రు. 800/-
తరువాత కట్టవలసిన సెక్యూరిటీ డిపాజిటు రు. 800/-

మద్రాసు 28-6-44 } జె. యం. బాంఫోర్డు,
ప్రెసిడెన్సీ పోర్టు ఆఫీసరు.

నోటీసులు

శ్రీ పుయ్యూరు యెస్టేటు యిలాకా యీ దిగువ గ్రామాదులలోని బంజరు భూములు జిరాయితీపరాకు యిచ్చే వుద్దేశ్యము వున్నది. పద్దకులునుగురించి దిగువ అడ్రసునుండి తెలుసుకొనవచ్చును.

1. చిన్నంపేట
2. శింగనూడెం
3. మడిచర్ల
4. యనమదలశివారు-రేగుంట

కోటగిరి కొండలరావు,
స్పెషల్ ఆఫీసరు,
పుయ్యూరుయస్టేటు రామమోలు P.O. కృ॥జి॥

మద్రాసుహైకోర్టు ఆఫ్ జూడికేచర్
ఆర్డినరీ ఒరిజినల్ అండ్ కెప్టమెంటరీ
అండ్ ఇంటెస్టయిన్ జూరిసడిక్షన
1944-వ సం॥పు ఒ. పి. నెం. 111.
1925 వ సం॥ ఇండియన్ వారసత్వపుఆక్టు 39 వ యు ఎస్ మరియు
కీ॥ శే॥ ఇంద్రకంటి వెంకటసుబ్బయ్యగారి అస్తులు, సెక్యూరిటీలు విషయమున
పటిషనర్లు:-ఇంద్రకంటి సీతారామచంద్రన్, ఇంద్రకంటి రుక్మాంబమ్మ.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, ఇంద్రకంటి వెంకటసుబ్బయ్యగారు ది 10-1-1944 వ నెం 41, రామస్వామిపీఠి, జార్జిటౌను, మద్రాసులో చనిపోయినారు. వారి వారసులను పైన తెల్పిన పటిషనర్లు పరుసను వారికొడుకు, భార్య, వారి ఆస్తిపాస్తులను క్లెయిముచేసి రాబట్టుకొనవలెనని కలిగియున్నారు సదరు కీ॥ శే॥ ఇంద్రకంటి వెంకటసుబ్బయ్యగారికి చెందిన అస్తులు, సెక్యూరిటీలను గురించి ఇండియన్ వారసత్వపుచట్టము 'డి' భాగము క్రింద సదరు ఇంద్రకంటి సీతారామచంద్రన్ గారికి రు 8,000 ల మొత్తమునకు వారసత్వపు సర్టిఫికేటు జారీచేయగోరి మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరు, మద్రాసువారు దరఖాస్తు చేయబడియున్నది. పై దరఖాస్తు చేంబర్సులోనందు జస్టిస్ గారి ముందుమున విచారణకు ది 20.7-1944 కు వాయిదా వేయబడియున్నది

మద్రాసు 29-6-44. } ఎస్. సీతారామయ్యర్. పటిషనర్లతరపు అడ్వొకేటు

గంటల పంచాంగం

తారణ సం॥ ఆషాఢ శు॥ చతుర్దశి
1944 సం॥ జూలై 5 బుధవారం
బు॥ చ ప 12-14 మా రా 10-10 వర్జ్యం రా 8-36 మొ 10-11 కు.
శు॥ పూర్ణిమ జూలై 6 గురువారం
గు॥ పూ ప 11-2 పూషా రా 9-12 వర్జ్యం ఉ 7-31 మొ ప తె 5-13 కు,

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆషాఢ శు॥ చతుర్దశి
బుధవారము

రష్యను విజృంభణ

రెండవరంగము ప్రారంభమైన పిదప రష్యనుల పని సులభమగునని ప్రతివారును అనుకొనుచున్నదే. నాజీయుద్ధయంత్రమెంత బలవత్తరమైన దైనను, పలుదిశలనుండి ఒక్కమారుగ మిత్రబలములు పైబడినపుడు, అన్నివైపులను సరిసమానముగ దెబ్బకాచుకొనుట దుస్సాధ్యము. కనుక జర్మనులు ఏదో యొకవైపున తమ బలముల కేంద్రీకరించుకొని మిత్రబలముల తీవ్రముగ నిరోధించి దెబ్బతీయుచు, మిగిలిన రంగములయందు సాధ్యమైనంతవరకు నిలువరించుచు వెనుకకు ఉపసంహరించుకొనక తప్పదు. నాజీనాయకులు ఇటలీయందును రష్యాయందును ఇంతవరకనుసరించుచున్న వ్యూహవిధానమిందు కనుగుణముగనే యున్నది. అందుచే, నాజీయుద్ధయంత్రము, రెండవరంగము నిమగ్నమై యున్న సమయమున రష్యను రంగమున, సోవియటు సేనలు మరల సంరంభించునో, సులభముగ పురోగమింపగల్గుదురని అనుకొనుచున్నదే. అయినను సోవియటుసేన లిపుడు సాగించుచున్న అద్భుతమును పురోగమనవేగము ప్రతివారికిని దిగ్భ్రమ కల్గింపక మానదు. పదిదినములక్రింద జర్మనుసేనలు వైట్ రష్యాయందు రెండువందల మైళ్లలో పువరకును ఆక్రమించి యున్నవి. సోవియటు సేన లీకొలది రోజులలో తుపానువలె నాజీ వహములపైబడి నిర్మూలించి రష్యా – పోలండు సరిహద్దులకు సమీపమున నున్న నాజీసైనిక ప్రధాన కేంద్ర మగు మిన్‌స్కు-నగరమును గూడ ఆక్రమించుకొనినవి. సంగ్రామారంభమునుండి నేటివరకును నాజీసేన లే రంగమునందును ఇట్టి పరాజయపరంపరలకు గురియై యుండలేదు.

మిన్‌స్కు-నగరము, పోలండు-రష్యాల ప్రాతనరిహద్దులకు సమీపమున నున్నది. సోవియటుసేన లీ నగరమును ఆక్రమించుటయే గాక, వాయవ్యముగను, నైగతి దిశగను విజృంభించుచు పోలండులోనికి గూడ చొచ్చుకొని పోవుచున్నవి. దీనితో సోవియటు బలములు తమ సరిహద్దులనుండి నిందుమిందు పూర్తిగశత్రుల వెడలగొట్టి తమ దేశమును శత్రువు నిర్ముక్తము గావించునని చెప్పవచ్చును. సోవియటుసేనలు ఇంతటితో తృప్తిచెంది విశ్రమించు నుద్దేశ మెక్కడను గనుపించదు. మిన్‌స్కు-ప్రాంతము నుండి పశ్చిమముగ పోలండులోనికిని, వాయవ్యముగ బాల్టికు సముద్రతీరము వైపునకును సోవియటుసేనలు చొచ్చుకొని పోవుచున్న కొలదియు, బాల్టికు రాష్ట్రములకును జర్మను భూభాగ మగు తూర్పు ప్రష్యాకును, దక్షిణము నుండియు తూర్పు నుండియు ఉపద్రవ మేర్పడును. మిన్‌స్కు-నుండి రష్యనులు బాల్టికు తీరమునకు సంరంభించునెడల ఎస్తోనియా, లిట్వియా మొదలగు బాల్టికురాష్ట్రములయందలి నాజీ బలములు తప్పించుకొనిపోవుటకిక భూమార్గ ముండదు. దానితో జర్మనీ నడిగడ్డయే సోవియటుదండయాత్రకు గురి యగు ప్రమాదము తటస్థించును. జర్మని క్షీణమార్గము గూడ తప్పవలె ననినయెడల నాజీ నాయకులు, అభయము పోలండు తూర్పు సరిహద్దులయందైన నిలచి పోరాడవలసియుండును. లేనిచో, సోవియటు సేన లచిరకాలముననే పోలండును గూడ పూర్తిగ ఆక్రమించి, జర్మనీపైననే దండయాత్రను సాగించుచుండును. ఈరష్యను విజయపరంపరల గాంచి నచో నాజీయంత్రమును పూర్తిగ నిర్మూలించి, మిత్రమండలికి సంపూర్ణ విజయమును సాధించుతుది పోరాటములు అచిరకాలముననే తూర్పు రంగములయందే సంభవించు నటుల గన్పించును.

భారతీయపారిశ్రామికుల ఇంగ్లండు ప్రయాణం

6 గురు పెద్ద వ్యాపారస్థులు పోవచ్చును

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, జూలై 3: భారతదేశంలోని యంత్రాగార పరిశ్రమలకు సంబంధించిన శాస్త్రపరిశోధనల డైరెక్టరగు సర్ శాంతిస్వరూప భార్గవగారు ఇంగ్లాండుకు అమెరికాకు ప్రయాణమై జూలై మాసాంతమునగాని, ఆగస్టు మాసారంభమునగాని వెళ్లెదరు. వీరివెంట భారతీయ శాస్త్రపరిశోధకులు 7 మంది వెళ్లెదరు.

ఇండియా ప్రభుత్వ పారిశ్రామికశాఖ సభ్యులితో భారతదేశ యంత్రాగార పరిశ్రమల ఖామందులను పెద్దవర్తకులు కొందరు యీ నెల 18 తేదిని ఢిల్లీలో సమావేశమై కొన్ని విషయాలు చర్చిస్తారు.

ఇంగ్లాండుకు అమెరికాకు భారతదేశ వర్తకప్రముఖులు కొందరు జక్కటి విషయమై ఆ మీటింగులో నిర్ధారణచేయబడును. సుమారు 6 గురు భారతీయ వర్తక ప్రముఖులు ఇంగ్లండుకు పోవచ్చును.

పారిశ్రామికశాస్త్ర పరిశోధక వ్యవహారనిర్వహణ మండలియొక్క సమావేశం ఢిల్లీలో ఆగస్టు నెల 1 తే జరుగును. ఈ శాస్త్రపరిశోధనా వ్యవహారముల శాఖకు పారిశ్రామిక డిపార్టుమెంటు లోనుంచి తొలగించి అభివృద్ధిశాఖలో చేర్చవలెనని కోరును. ఆదిశలో తీర్మానించబడవచ్చును. అభివృద్ధిశాఖకు సర్ అర్దేషిరు దళాలుగారు అధికారి సభ్యులుగా నియమింపబడినారు.

బర్మా యుద్ధరంగంలో

పత్రికా విలేఖరుల సౌకర్యాలు

ఢిల్లీ, జూలై 3: బర్మాయుద్ధరంగంలో పత్రికా ప్రతినిధులకు చేయబడిన సౌకర్యముల గురించిన వివరము లిచ్చుడు తెలియుచున్నవి. పత్రికాప్రతినిధుల సహాయార్థమై ప్రత్యేక మొకడి'జను ఏర్పాటు చేయబడినది. మౌంటు బాటెను సేనాని యొక్క ప్రధాన కార్యస్థానము వద్ద కూడా ప్రత్యేకమైన పత్రికా ప్రతినిధి కార్యాలయోద్యోగులు కొందరు నియమింపబడిరి. యుద్ధరంగములోని అనేక ముఖ్యస్థలందు పత్రికా విలేఖరులు మకాముగా ఉండుటకున్నూ వారి పనులు సక్రమముగా నిర్వహించుకొనుచుండుటకున్నూ వసతు లేర్పాటు చేయబడెను. పత్రికాప్రతినిధులను బర్మారంగములో యుద్ధంజరిగే ప్రదేశాలకు తీసికొని పోవుచున్నారు. బర్మాక్కడ్డుపడు విమానాల మీద జపాను సేవలు మకాములను కూడా దాటి చాలాదూరము తీసికొని పోవుచున్నారు.

పత్రికా విలేఖరులు వ్రాసెడి యుద్ధవార్తలు యుద్ధరంగాలు మోటారులమీదను విమానాల మీదను కూడా సైనికాధికారి కార్యాలయం వరకు తీసికొని పోవుచున్నారు. సింహళంలోను, బర్మాలో ఉన్న 14 వ సైన్యం ప్రధాన కార్యాలయం నడ్డదు వైర్లెస్ (తీగలేని) విద్యుద్వార్తా ప్రచారక యంత్రములు ప్రతిష్ఠింపబడినవి అచటినుండి రేడియో టెలిగ్రాముగా అచటి యుద్ధవార్తలు పరాసరి ఇంగ్లండుకు పంపబడుచున్నవి. ఇవి ప్రత్యేకము పత్రికాప్రతినిధుల ప్రత్యేకోపయోగమునకై ప్రతిష్ఠింపబడినవి.

పంచగనిలో గాంధీజీ

ఖులాసాగా వున్నారు

పంచగని, జూలై 3: మహాత్మా గాంధీగారు హిందూ ఆరోగ్య సదనంలో ఇవాళ సాయంత్రం ప్రార్థనలకు హాజరయ్యారు. బసనుంచి ఒక అరమైలు నాహ్యాళిపోయి కారులో తిరిగివచ్చారు.

డా॥ సుశీలనాయర్, డా॥ జీవరాజ మెహతాగారలు బాపూజీని పరీక్షించి ఈ విధంగా ప్రకటిస్తున్నారు: "గాంధీజీ నిన్న ఖులాసాగా ప్రయాణం చేశారు. రాత్రి బాగా నిద్రపోయారు. బాగా విశ్రాంతి తీసుకున్నారు. తేటగా కనిపిస్తున్నారు. రక్తపోటు ఒడుదుడుకులు లేకుండావుంది. దర్శనాలకోసం, ఇతర కార్యాలకోసం మహాత్ముని బాధించవద్దని చేసిన విన్నపాన్ని ప్రజలు చక్కగా పాలించారు"

మహాత్ముని ఆరోగ్యం

పంచగని, జూలై 3:— డా॥ మెహతా డా॥ నాయర్‌గార్లు యునైటెడ్ ప్రెస్ విలేఖరితో యిలా చెప్పారు.

"ఈ ఆరోగ్య ఆశ్రమంలో చక్కని వాతావరణంలో బాపూజీ తమ ఆరోగ్యాన్ని కోలుకుంటారని అనుకొంటున్నాము. గత రెండురోజులులాగా వాతావరణం హాయిగానే యున్నట్లయితే మొదట అనుకొన్నంతకాలం మహాత్ముడు యిక్కడ ఉండవచ్చు. ఆయనకు కావల్సింది పూర్తి విశ్రాంతి మహాత్ముని ఆరోగ్యాన్ని అభిలషించే వారంతా ఆయనను ఏమీకదపకుండా ఉండాలి. అవసరమైనప్పుడు వైద్యులు పరీక్షచేస్తూ ఉంటారు. అనుదినము ప్రకటనలు ఉండవు. ఈవాళ మౌనదినం అవటంవల్ల ఆయన ఎవరితోను మాట్లాడలేదు. సాయంత్రం ప్రార్థన అయ్యాక గాంధీజీ హరిజన నిధికి సంజ్ఞలతో డబ్బురసూలు చేశాడు. మహాత్ముని చెంటవచ్చిన శ్రీ శాంతిసుమార్ మొరార్జీగారు రేపు బొంబాయి వెళ్తారు. మళ్లీ వచ్చేవారం పంచగనికి వస్తున్నారు.

యు ప్రె

బొగ్గుపరిస్థితి

కలకత్తాలో సప్లయి మెంబర్

కలకత్తా, జూలై 3: సప్లయి మెంబర్ సర్ ఎ. రామస్వామి మొదలియార్‌గారు బొగ్గుపరిస్థితి పరిశీలన నిమిత్తం ఈ నగరంలో నాల్గురోజులు గడిపారు బొగ్గుగనుల యజమానులను, గనిపనివారల ప్రతినిధులను దళారీవ్యాపారులను కలుసుకుని ఆయన విపులంగా చర్చించారు. కోల్ (బొగ్గు) కమిషనర్‌తో దీర్ఘమైన సంప్రదింపులు జరిపినారు.

దీని ఫలితంగా వచ్చే జనవరినుంచి బొగ్గు ఉత్పత్తి, దాని పంపకం, సవ్యంగా జరిగిపోతవనీ, ఎవరికీ ఇబ్బందిలేకుండా వుంటుందనీ, అంటున్నారు యుద్ధావసర పరిశ్రమలకు, ప్రజల సాధారణమైన వాడుకకు ఇక ఇబ్బంది వుండదనీ, ముమ్మందు ఈ కొలదిమాసాలలో ఉత్పత్తికొంచెమే అయినప్పటికీ ఇబ్బందిలేకుండా గడచిపోగలదనీ అంటున్నారు.

ఇతర పరిశ్రమలకు సాధ్యమైనంత సప్లయివుంటుంది. విలైనంతవరకు బొగ్గుకు బదులు మరేదైనా ఉపయోగించడం అవసరమనీ హెచ్చరించడమైనదని తెలుస్తున్నది.

కంట్రోల్‌బోర్డు సమావేశాలకు సెల సెల సప్లయిమెంబర్ కలకత్తా వస్తారని తెలుస్తున్నది.

భార్యాచౌర్యం

పోలీస్ జవానుకు కఠినశిక్ష

హైదరాబాద్, (సింధు) జూలై 26: తోటి పోలీస్ జవాన్ భార్యను దాచివుంచినందుకని క్రిందికోర్టులో 9 మాసాల కఠినశిక్షకు గురియైన హెడ్ కానిస్టేబిళ్లు లాం హైదర్ అపీల్ నేడు జిల్లాజడ్జిచే కొట్టివేయబడింది. ఈ కేసు వివరమిది: తన భార్య ప్రసవింపనున్నందున తోడు కావలెనని స్నేహితుడు తన తెగవాడు అయిన తోటిపోలీసు జవాను ఒక పఠానుభార్యను సహాయం పంపవలసిందని, లుంహైదర్ మిత్రుని కోరినాడు. మిత్రుడు హైదర్‌కోల్కెను మన్నించి భార్యను సహాయం పంపినాడు. అంతే. మళ్లీ భార్య అతనికి దక్కలేదు. పఠానులు హైదరిచ్చిన సమాధానమిది: "నేను మాత్రము నింగినాము. మళ్లీ దానిని కక్కలేను."

హైదర్ చర్యను, ఇతనికి ఇందులో సహాయపడిన మరి యిద్దరు పోలీసు జవానుల చర్యను తీవ్రంగా నిరసిస్తూ, క్రింది కోర్టు శిక్షను ఖాయపరుస్తూ జిల్లాజడ్జి తీర్పుచెప్పారు. 'సంగ్రహజ్ఞ్యర్'

ప్రపంచ ఆర్థికనిధి

లార్డ్ కీన్స్ ప్రసంగం

బ్రెటన్‌వుడ్స్ (అమెరికా) జూలై 4: తక్షణం అంతర్జాతీయ బ్యాంక్ ఒకటి ఏర్పాటు కావలసిన దనిచెప్పి, దాని పనిని లార్డ్‌కీన్స్ ప్రపంచ ఆర్థికనిధి మహాసభలో నేడు ఇలా వివరించాడు: ఈ బ్యాంక్ సభ్యత్వం గల దేశాలకు అప్పు లిస్తుంది. ఇతరత్రా మార్కెట్‌లో ఆదేశాలు చేయగల అప్పులను ఈ బ్యాంక్ గ్యారంటీ చేస్తుంది. బ్యాంక్‌వారే మార్కెట్‌లో బుణంతీసి, స్పెషల్ రేటుకు సభ్యత్వంగల దేశానికి ఈయవచ్చును. బ్యాంక్ బాధ్యత సభ్యత్వం గల అన్ని దేశములపైనా వుంటుంది బ్యాంక్ బాధ్యత సభ్యత్వం గల అన్ని దేశములపైనా వుంటుంది బ్యాంక్‌లోని రొఖం ఎక్కువభాగం అమెరికాయే సప్లయి చేస్తుంది.

ఆర్థికనిధి: వెండిస్థితి

బ్రెటన్‌వుడ్స్, జూలై 3: వెండిస్థితి విషయం ప్రపంచ ఆర్థికనిధి మహాసభలో చర్చకు రాగలదని అమెరికా ఖజానాకు మంత్రి ప్రకటించాడు. నిధివిధానంలో వెండిని చేర్చే ప్రతిపాదనను ఖజానాశాఖ ప్రతిఘటిస్తుందని తెలుస్తున్నది.

ఆర్థికమహాసభ: న్యూజీలాండ్

వాషింగ్టన్, జూలై 3: ప్రపంచ ఆర్థిక నిధి మహాసభ ప్రతిపాదనలను చర్చిస్తూ, న్యూజీలాండ్ ప్రభుత్వ ప్రత్యేకప్రతినిధి ఇలా ప్రకటించింది: "పాత బంగారు ప్రమాణం పద్ధతికి న్యూజీలాండ్ ఆర్థికవిధానం తిరిగి వెళ్లడం మాకు సమ్మతమే ఇష్టంలేదు."

రెండవ రంగం

(1-వ పేజీ తరువాయి)

యుద్ధం నల్లబడింది. ఉభయపక్షాలవారు తమ తమ శ్రేణులను పునర్నిర్మించుకున్నారు. అడపా దడపా చిన్న చిన్న ఎదురుబొట్టడులు సాగించడంకంటే పెద్ద పెట్టున ఒకే బొట్టడి సాగించడానికి మార్షల్ రోమెల్ సంకల్పించుకున్నట్లు కనిపిస్తున్నది. అంచేతనే, ఇక ఈ జర్మనుసేనాని కవచ, కాల్బల, ఫిరంగిదళాలను ఒక్కుమ్మడిగా ప్రయోగించవచ్చు. ఓడాన్ నదీప్రాంతాన్ని ఆక్రమించిన బ్రిటిషుసేనలను తోమివేయడమే ఇతడి ఉద్దేశమైవుండాలి. ఇప్పటికి జర్మనులు 24 ఎదురుదాడులు జరిపి విఫలులైనారు. రోమెల్ పెద్దపెట్టున దాడిజరిపితే దాన్ని ఎదుర్కోవాలనే మాంట్‌గోమెరీకూడా కోరుకున్నాడు. ఒక్క టిల్లీ-కేన్ రంగంలో ప్రస్తుతం 11 జర్మనుదళాలు పోరాడుతున్నవి.

ఛెర్బోర్గ్ ద్వీపకల్పంలో జరిగిన ఆఖరు యుద్ధంలో జర్మన్ సేనాని కర్నల్ కైల్, అతడి ఉద్యోగులు, రెండు మూడువేల మంది సైనికులు ఖైదీలుగా చిక్కారు.

కేన్‌రోడ్ల నాశనం

కేన్ పట్టణం చుట్టూవున్న పదకొండు రోడ్లను మిత్రసేనలు ఇప్పటివరకు నాశనం చేయగలిగినవి ఒక్క రోడ్డుమాత్రం జర్మనుల అధీనం లో వున్నవి. వాటిద్వారా శత్రుసేనలకు సరఫరాలు రావచ్చు.

లహోబెరిక్, లాంగ్రేయి లాంబర్, ఛెఫిమ్ డీసెయింట్‌లో, వైటెల్, హెండెహోగ్రామాలు అమెరికన్ సేనలకు వశపడినవని ఒక వార్త వచ్చిందిగాని, ఈ వార్త నృవపడలేదని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన. పశ్చిమకోస్తాలోవున్న సెయింట్ సావూర్ డీసీకేపాయింట్ మొదలు సెయింట్‌సావూర్ లీనికోంటి మీదుగా కారెంటాన్ వరకు సెలవంక ఆకారంలో అమెరికన్ సేనలు విజృంభించినవి. నార్మండీలో వాతావరణస్థితి విమానయుద్ధాలకు అనుకూలంగా ఇంకా మారలేదు

సోమవారం మధ్యాహ్నం కేన్ ప్రాంతంలో కొన్ని స్థానికసంఘర్షణలు జరిగినవి. యుద్ధరంగమంతటా మిత్రసేనలు శత్రుసేనలతో తలపడే వున్నది. మిత్రగస్తీదళాలు ఎస్కీప్రాంతంలో చాలా వరకు చొచ్చుకుపోయినవి.

బర్మాయుద్ధం

(1-వ పేజీ తరువాయి)

లోకికూడా విజృంభించవచ్చు. వర్షాలు రావటంవల్ల ఇక్కడ చిక్కులు వచ్చినవి. కుంభవృష్టి కురుస్తోంది. ఇంకా ముసుళ్లపండుగ ముగుసివుంది. ఇక చిండిట్లు ఎక్కడనచ్చి మీదపడతారో అని శత్రువులు ఎప్పుడూ ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకు కూర్చుంటున్నారు.

మిత్రసైనికాధికారి మాయం

కీ॥ శే॥ బింగేల్ సీనియర్ అక్కిని ట్రేడింగ్ స్టాఫ్ ఆఫీసరయిన ప్రిగెనీర్ సెనర్లీ మార్కు గారు కనిపించటం లేదు. బహుశః మిత్రప్రాంతంలోనే విమానప్రమాదంలో చచ్చిపోగా రజపుటంటున్నారు. నుంచి విమానాల్లో మే 25 వ తేదీన విమానం ఎక్కటం అభిరుచిగా మాశారట.

మాచ్‌ఖండు స్కీము

ఒరిస్సా ఆలోచిస్తున్నది

కటకం, జూలై 4: జయపూరు మహారాజాగారు తాము ప్రత్యేకంగా మదరాసు ప్రభుత్వంతో దుడూమా హైడ్రో ఎలక్ట్రికు స్కీముగూర్చి గానించుకొన్న ఒడంబడికయొక్క ప్రతిని జూను 28 వ తేదీన ఒరిస్సా ప్రభుత్వానికి పంపిరి. ఒరిస్సా ప్రభుత్వంవారు దీనిగూర్చి న్యాయశాస్త్రజ్ఞుల సలహాను కైకొనుచున్నారు" అని ప్రభుత్వప్రకటన తెలుపడెను

ఈ ఒడంబడిక గూర్చి తమకేమి తెలియదనియు, మదరాసు, ఒరిస్సా జయపూరు ప్రభుత్వముల యిష్టాగోష్టి సభలో తేలిన అంశములగూర్చి ఒరిస్సాప్రభుత్వంవారు న్యాయశాస్త్ర సమాలోచన చేస్తున్నారనియు, తా మింతవరకు ఎట్టిఒప్పందం గానించలేదనియు కూడ ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

ఇటలీ యుద్ధం

1 వ పేజీ తరువాయి

తున్న మిత్రసేనలు మాంటిఫాగ్లీను వరకు చేరినది. సోనిరోఅను పట్టణము మిత్రసేనల వశమైనది. ఇప్పుడీ సేనలు మాంపోనునదిని దాటి (1) ఓబెరో (2) లారెబో అను రెండు పట్టణాలను ఆక్రమించెను.

కొన్ని మిత్రసేనలు అంబర్‌కైడ్‌కు దక్షిణంగాఉన్న మాంటి గుడియాలో చేరినవి.

(1) డిఎల్సా మాంటిరోనీ (2) ఆంసియానో అను కోటలు ఆక్రమింపబడెను.

ఫ్రెంచిసేనలుకూడా సీనా నగరమునకు రెండుమైళ్లే దూరంలోనికి చేరినవి.

జర్మనుసేనాని బర్తరఫు

ఇటలీలో జర్మను 14 వ సైన్యమును నడిపించుచున్న కర్నలు జనరలు వాన్ మాకెన్సను బర్తరఫు చేయబడినట్లుగా కన్పించుచున్నదని ఇటలీలోని భారతీయ సైన్యంతో ఉన్న ఆస్ట్రేలియా పెడ్ ప్రెస్ విలేఖరి అబ్దుల్ ఖాలేకుకలిగారు వ్రాయుచున్నారు. ఇటలీలోని జర్మనుసైన్యం విశేషంగా నష్టమైనది. ఈ నష్టమునకు ఆ జర్మనుసేనాని శౌర్యహీనతవల్ల అతడు బర్తరఫు చేయబడియుండవచ్చును.

జర్మనులు సీసీనాప్రాంతంలో చాలా మందుగనులను మాటుపెట్టినారు. ఎండిన నది పడకలలో 800 మందు గనులను జర్మనులు నాటిరి. బ్రిటిషు అష్టమసైన్యమిప్పుడు ఫోజానో వైపుకు వడిగా పోవుచున్నది.

అమెరికా ప్రభుత్వ యుద్ధ కార్యదర్శి యగు హెన్రీ స్టిమ్సనుగారు నేడు సోమవారం ఇటలీలోని ఒక విమానాశ్రయంలో దిగిరి. ఇచటి సేనలను ఆస్పత్రులను యుద్ధరంగ నిర్మాణములను తనిఖీచేయుటకొరకు నూ; ఇటలీలోని మిత్రసైనికాధికారులతో సంప్రతించుటకొరకునూ స్టిమ్సను గారిచటకు విచ్చేసిరి.

మిత్రవిమానదాడి

హాంగ్‌కాంగ్‌రాజ్య ముఖ్యపట్టణమైన బుడాపెస్టునద్దనున్న కిరపనాయిలు శుద్ధీకరణయంత్రాలయములమీదను అచటి రైలుస్టేషను భవనములమీదను మిత్రవిమానాలు బాంబులువేసెను. యుగోస్లావియారాజ్యంలోకూడా అనేకచోట్ల బాంబులు వేయబడెను. 57 శత్రువిమానాలు ధ్వంసమైనవి. మిత్రవిమానాలలో 15 బాంబర్లు 8 ఇతర విమానాలు కన్పించుటలేదు. జూలై 1 తేదీన రాత్రి 4 పెద్ద బాంబరు విమానాలు మనవి కన్పించలేదు.

మిన్‌స్కు రష్యను వశమైనది

(1-వ పేజీ తరువాయి)

ప్రాంతాలకు సమీకరణచేసి పారిపోయెను. రష్యను సేన మన జర్మనుసేనలను వెంటాడి తరుముచున్నది. వెంటాడుచున్న రష్యను సేనతో తీవ్రపోరాటం జరుగుచున్నది

పోలోస్కు అనే పట్టణంకోసం ఘోరయుద్ధం జరుగుచున్నది.

మోలోడెక్నో అను పట్టణ పరిసరములలోకూడా యుద్ధం తీవ్రంగా జరుగుతోంది.

పైటురస్కాలో జర్మనులు నిర్మించుకొన్న దుర్గశ్రేణియొక్క ఉత్తరపు కొనయందు పోలోస్కు నగరంకలదు. పోలోస్కు నగరవీధులలో పోరాటము జరుగుచున్నదని జర్మను వార్తా సంఘము ప్రకటించుచున్నది. జర్మను సేనలు అనగరమునకు వాయవ్యముగాను పశ్చిమంగాను ఉన్న ప్రదేశములకు చేరుచున్నవి. ప్రమోలోటెక్నో అను పట్టణం మిన్‌స్కునగరానికి వాయవ్యంగా 50 మైళ్లదూరములో ఉంది.

జూలై 2 తేదీ అన్ని రంగాలలోను 85 శత్రు టాంకులు, 15 శత్రు విమానాలు నాశనమైనవి.

ఫిన్లండురంగములో కరేలియను ప్రాంతంలో పెట్రోజావోస్కు పట్టణానికి ఉత్తరంగా, వాయవ్యంగా జూలై 3 తేదీ రష్యనుసేన ముందుకు చొచ్చుకొనిపోయి 50 గ్రామాలను ఆక్రమించెను.

గుంటూరు స్త్రీల కళాశాల

15 వ తేదీ ప్రారంభోత్సవం

గుంటూరు, జూలై 4: పురపాలకసంఘం వారు స్థాపించిన లేడీ హూప్ స్త్రీల కళాశాల తరగతులు ఈ 15 నుంచీ ప్రారంభమవుతాయి. సర్ రామలింగారెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు. ఇండిగూడాలో పురపాలక సంఘాల ఆదర్శాన స్త్రీల కళాశాల నడపడం ఇదే మొదలు.

గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షుడు

కృష్ణయ్య చౌదరిగార్ని ఎన్నుకన్నారు

గుంటూరు, జూలై 4: గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షు ఎన్నికను జిల్లాకలెక్టరు ఖాస్కరరావు నాయుడుగారు ఇవాళ జరిపారు. 33 సభ్యులు హాజరయ్యారు. శ్రీ పాములపాటి వెంకటకృష్ణయ్యచౌదరిగారు నేడు ఏకగ్రీవముగ అధ్యక్షులుగ ఎన్నుకోబడిరి. అధ్యక్షుల అభినందించుమాఅబ్దుల్ సలాం గోపాలరావు, రాజారావు, మోజెస్ గారలు మాటలాడారు. అధ్యక్షులు వుచితోపన్యాసం ఇచ్చారు. కలెక్టరుగారు గూడా అభినందించారు కలెక్టరగుంచి బోర్డు చార్జి చౌదరిగారు నిన్న తీసుకున్నారు.

ఎం. రామరత్నం

మదరాసు జూలై 4: 'భారతదేవి' సంపాదకుడను ఎం. రామరత్నంగారిని నేడుదయం పోలీసువారు డిఫెన్సురూల్సు ప్రకారం అరెస్టుచేసిరి.

"శాశం పగలగొట్టండి" అని మార్చిలో వీరొక కరపత్రం ప్రకటించి నందుకు డిఫెన్సురూలు 38 (1) ప్రకారం అరెస్టు చేయబడిరి. నేడు జామీను నిరాకరించబడెను.

యుద్ధం త్వరలో ముగియును

ఆగాఖాన్ అభిప్రాయం

లండను, జూలై 4: ఆగాఖాన్‌గారు స్విజర్లాండునుండి ఆఫ్రికాలోని తన శిష్యులకొక సందేశం అందజేస్తూ యుద్ధం త్వరలో ముగియునని అభిప్రాయం వెలిపినట్లు డెయిలీ మెయిలు విలేఖరి డారెస్ సలాం దెలుపుచున్నాడు.

సామగ్రి ఉత్పత్తి తగ్గుచున్నది

వాషింగ్టన్, జూలై 3: అమెరికాలో తయారు కావలసిన యుద్ధ సామగ్రి నిర్ణీత ప్రమాణాలకు తయారు కావడంలేదనిన్నీ, యుద్ధసామగ్రి ఉత్పత్తి విషయమై గల కంట్రోలు నియమాలు కొంత సడలించి ఆ పని తొందరగా జరుగునట్లు యుద్ధ సామగ్రి ఉత్పత్తిబోర్డు తోడ్పడాలని అమెరికా యుద్ధశాఖ యీ దినం ప్రకటించెను.

యుద్ధరంగంలో అత్యవసరమైన సామగ్రులు ట్రక్కులు విమానకేంద్రాల నిర్మాణ పరికరాలు, రోడ్లు నిర్మాణానికి వలయు సామగ్రి మున్నగునవి నిర్ణీత పరిమాణములకు తయారుకాకున్నవి. మోటారు టైర్లు విమానోత్పత్తి కూడా తగ్గిపోయెను.

గత మే నెలలో 18550 లక్షల డాలర్లు విలువగల సామగ్రితయారైనది. కాని ఆ మొత్తం 1944 సం॥ లో జరుగవలసిన ఉత్పత్తికి 17% తక్కువని అమెరికా యుద్ధశాఖ తెలుపుచున్నది. రాయిటరు.

జమ

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు1/12/- సం॥ర ఫలితం నెలలవారీ రు 2.
పండితే నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు
అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచిన చో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువరాదు. రెండుగంటలలోపుగా మేలు కోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇవి హాని చేయవు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు.
8 (2-69)
AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

వెల్లింగ్టన్
మౌంటురోడ్డు: Phone : 2394.
ప్రతిరోజు మ॥ 3-30, సా॥ 6-30 రా॥ 9-30
గరుడ గర్వభంగము
ఈ సం॥ ఉత్తమోత్తమ పౌరాణిక చిత్రము

నవయౌవనము
భానుపుష్టికి, కామశక్తికి రమణవిలాసిని యుక్తమైనదనుచు పేర్కొనుచు వృద్ధికరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు. 1. ముదలవంతరిఫార్మసీ, 184, నైనాలవారు, మద్రాసు.
ఏలూరు:—రావుస్ మెడికల్ స్టోర్సు.
రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—దాంబే ఫేడింగ్ కంపెని.
తాడికొండ:—నేటివు డాక్టర్, పాదకాటూరు.
బల్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్లిబజారు.
తిరువరి:—త్రిలింగ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్
ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

నెరసిన వెంట్రుకలకు పరవళౌషధము
KALA TEL (Regd.)
కాలా తేల్ (రిజిస్టర్డు)
భారతీయ వనౌషధులతో శాస్త్రీయపద్ధతులమీద చేయబడినది. తెల్ల వెంట్రుకలను సరిచేయగల వుత్తమ ఔషధము. క్రమంగా వాడితే కుదుళ్ళనుంచీ నల్లని క్రొత్తవెంట్రుకలు యెదుగుతవి. ప్రమాదకరమైన రసాయనికము లేవీ లేవు. వెంట్రుకలను రాలకుండా చేస్తుంది. సీసా 1-కి రు. 2-0-0 మాత్రమే పోస్టేజి వేరు. వర్తకు లందరివద్దను కెమిస్టులవద్దను దొరకును.
సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
ఢిల్లీ కెమికల్ అండ్ పెర్ఫ్యూమరీ వర్క్సు,
సుల్తాన్‌మండీ, లాహోర్.

కాంతరిడైన్
తలనూనె
శ్రేష్ఠమయిన తలనూనె

చుండ్రు, వెంట్రుకలు నన్నబడుట, అకాలమలో నెరయుట మొదలగు వెంట్రుకల యొక్కయు తలచర్మముయొక్కయు వ్యాధులను పోగొట్టుటలో అమోఘమైనది.
BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY
మద్రాసు యేజంట్లు:
ఎన్. దేశాయ్ గౌండర్ & కో,
41, బందరు వీధి.



కాలేజీ స్థాపింప ఆలోచన

ఏలూరు పురపాలకసంఘ తీర్మానములు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూను 30:— ఏలూరు పురపాలకసంఘ సాధారణ సమావేశమొకటి ఈ సాయంకాలము శ్రీ రా॥సా॥ దామరాజు వెంకట్రావుపంతులుగారి అధ్యక్షతను జరిగెను. సమావేశమందు ముందుగా 17 వ వార్డు మహమ్మదీయస్థానమునకు పోటీలేకుండ ఎన్నుకొనబడిన మహమ్మద్ మీరా షరీఫ్ సాహెబుగారు రాజభక్తి ప్రమాణము గైకొనిరి.

పరిపాలనా నివేదిక

అనంతరము సంఘముయొక్క 1948-44వ సంవత్సర పరిపాలనా నివేదికచదివి ఆమోదింపబడెను. నివేదికయందు ముఖ్యమైన విషయము, పన్నుల వసూలులో అభివృద్ధి, ఈ సంవత్సరము పన్నుల ఆదాయము నూరింట 98 2 పాళ్లుగా, యితరరాబడి నూరింట 99 2 పాళ్లున్నూ వసూలుచేయబడెను.

అదియుగాక సెకండరీవిద్య చదువుచున్న విద్యార్థుల సంఖ్యకూడ అంత క్రితము సంవత్సరమున్న నివేదిక సంవత్సరములో హెచ్చియుండెను. నివేదిక సంవత్సరములో గ్రొత్తగా ప్రసూతి శిశుసంరక్షణాలయ మొకటి యునిసిపాలిటీ తరపున శ్రీమతి దామరాజు కమలమ్మగారిచే ప్రారంభింపబడెను.

కాలేజీ స్థాపించుటకు సంకల్పము

అనంతరము పురపాలక సంఘమువారు, ప్రజలనుండి తగిన ద్రవ్యము వసూలు చేసి, ఈ జిల్లా ప్రజల యుపయోగార్థము ఒక ఫస్టుగ్రేడు కాలేజీని ఈపురమందు స్థాపించి, 10 హైస్కూళ్ళున్నూ, కాలేజీ విద్యకు వసతిలేని ఈ జిల్లా కొరత తీర్చుటకు తీర్మానింపబడెను. తీర్మానము శ్రీ కొత్తమాసు సీతారామయ్యగారు రుపపాదింపగా శ్రీ కవి గుళ్ళ శివలక్ష్మీనారాయణగారు బలపర్చిరి.

పుష్కరాలు పూర్తి అయినాయి

నర్సాపురం: గోదావరి పుష్కరములు జూన్ నెల 30 వ తారీకుతో అంతమయ్యాయి. సుమారు యీ గ్రామం 60 వేలమంది యాత్రికులు వచ్చారు. ఏ అంటువ్యాధీ అంకురించకుండా యాత్రికులందరు సుఖంగా వారివారి గ్రామాలకు చేరుకున్నారు. పంచాయితీబోర్డువారు జిల్లా బోర్డువారు తగిన సిబ్బందిని నియమించి మంచి ఏర్పాటులు చేశారు హిందూస్తాన్ స్కౌట్సు అసోసిలేషనువారు కూడ మంచి ఏర్పాటులు చేసి ప్రజల మన్ననలకు పాత్రులయ్యారు.

కాని మొదటనుంచి చివరవరకు ప్రతి యాత్రికుడును రైల్వేటిక్కట్లు దొంకక యమయాతన పడ్డారు.

2300 నేతిడబ్బాలు సీలుచేయబడుట

గుడివాడ, జూలై 2: బెజవాడలోని మిలిటరీ నేతి కంట్రాక్టర్లకు సప్లయిచేసే స్థానికవర్తకులు తిరువీధుల కోటయ్య, పచ్చిరెడ్డి వెంకటస్వామి, పి. శేషయ్య చెట్టిగార్ల కొట్లలోనున్న రు 1,2880) ల విలువగల సుమారు 2300 నేతిడబ్బాలను సి. ఐ. డి ఉద్యోగులు పట్టుకొని, పరిశోధననిమిత్తం శాంపిళ్లు తీసుకొని ఆ డబ్బాలుగల కొట్లను సీలుచేసిరి. కొట్లకు పోలీసుకాపలా వేయబడెను నేతిలో కల్తీ కలదను అనుమానముపై యిటుల చేసినటుల తెలియవచ్చినది.

ప. గో. జిల్లా ఫుడ్ కౌన్సిల్

తవుడుధర నిర్ణయించుట

ఏలూరు, జూను 30: ఈ నెల 27 వ తేదీన జిల్లాకలెక్టరు రా. బ. టి. ఎస్. రాజమయ్యగారి అధ్యక్షతను జరిగిన ప. గోదావరిజిల్లా ఫుడ్ కౌన్సిలు సమావేశమందు ఈ జిల్లాలో తవుడుధర 2 యింపీరియల్ మణుగుల బస్తా 1 కి సంచితోయైన రు 6 చొ॥ నను, సంచికాక రు 5 చొ॥ ధర యుండనట్లు నిర్ణయింపబడెను.

గుండుగొలనులో ధాన్యము నేకరణ

ఏలూరు, జూను 30: ప. గో. జిల్లా అసిస్టెంటు గ్రెయిన్ పర్చేసింగ్ ఆఫీసరు గారు ఈనెల 28 తే గుండుగొలను గ్రామములో రైతుల వద్దనుండి 13000 బస్తాల ధాన్యం కిక్విజిషన్ చేసి శ్రీ ఉమాకాశీ విశ్వనాథంగారి మిల్లుకు పంపవలసినదిగా ఉత్తరువు లిచ్చిరి.

ముంజులూరి కృష్ణారావుగారు
ఏలూరులో గత 29వ తేది మరణించిరి

ఏలూరు, జూను 30: ఆంధ్రనటకులలో సుప్రసిద్ధులును, జీవితమునంతనూ నాటకకళా సేవకే వినియోగించినట్టియు, నాట్యకళాప్రపూర్ణ శ్రీ ముంజులూరి కృష్ణారావుగారు గత రాత్రి తన 60 వ ఏట పరమపదించిరి. బాల్యమునందే బందరులో రాయల్ థియేటరునందు జేరి, పేరెన్నికగన్న నటకులైన శ్రీ కృష్ణారావుగారి నటనాసామర్థ్యము ఆంధ్రదేశమెల్ల ఎరుగును. తరువాత శ్రీ కృష్ణారావుగారు ఏలూరువచ్చి కొంతకాలము గ్రేటిండియన్ థియేటర్‌లోనూ, తరువాత సీతారామాంజనేయ నాటకసమాజమందును, ఇటీవల ప్రభాత్ థియేటర్సునందునూ పనిచేసియుండిరి. పాండవనాటకములు, గయోపాఖ్యానములయందు శ్రీ కృష్ణుడుగను, సాంద్రగుప్తయందు చాణుక్యుడుగను, ప్రతాపరుద్రీయమునందు యుగంధరుడుగను, వరవిక్రయమందు సింగరాజు లింగరాజుగనూ పేరిపాత్రధారణ అద్వితీయముగ నుండెడిది. వీరి మరణమువలన ఆంధ్రదేశమొక మహానటుని గోల్పోయినదనిన అతిశయోక్తి కానేరదు. శ్వ. వి.

కస్తూరిబా నిధి
మదనపల్లి తాలూకా సంఘ స్థాపన

మదనపల్లి, జూలై 3: కస్తూరిబా స్మారకనిధికి ద్రవ్యంవసూలుచేసే నిమిత్తం ఈ తాలూకా ప్రముఖుల సమావేశం నిన్నటి దినం శ్రీ సి. రామిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. తాలూకానిధి వసూలుపనిని సాగించుటకు ఏర్పాటు చేయబడింది.

అధ్యక్షుడు: శ్రీ సి. రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ ఎం. వి. పాపన్నగుప్త, కార్యదర్శి: శ్రీ ఓలేటి వేంకట కృష్ణయ్య శెట్టి, సహాయకార్యదర్శులు: (1) శ్రీ టి. బి. సుబ్బరావు, (2) ఎ. నరసింగరావు, బి. ఏ, కోశాధికారి: శ్రీ యస్. మురాన్ సా, ఈ తాలూకాలో రు 5,000 లకు తక్కువ గాకుండా ద్రవ్యం వసూలుచేయునట్లు తీర్మానించబడెను.

మదనపల్లి కళాశాలలో చోరీ

మదనపల్లి జూలై 3: మదనపల్లి కళాశాల ఆఫీసులో గత శుక్రవారం రాత్రి రూ. 4000 వరకు చోరీ అయిన సందర్భంలో పోలీసులు చురుకుగ పనిచేస్తూ దర్యాప్తు చేస్తున్నారు. కానీ అంతు ఇంకా దొరకలేదు.

కళాశాల ప్రారంభం

ఈ దినం (3 తేది) మదనపల్లి కళాశాల తెరవిరి. పండిత కె. సుబ్బశాస్త్రిగారు సరస్వతీపూజ గావించిరి. ప్రిన్సిపాలు బి. ఆర్. కుమార్‌గారు విద్యార్థినీ విద్యార్థులను ఆహ్వానించిరి.

ప॥ గో॥ జిల్లా జడ్జీ

మదనపల్లి సబ్‌కలెక్టరు శ్రీ కె. యస్. వెంకటరామన్ ఐ. సి. యస్. గారిని పశ్చిమ గోదావరిజిల్లా జడ్జిగ నియమించినారు.

ఉరవకొండ బాలికా పాఠశాల

కల్లూరు చిన్నవెంకటప్ప శ్రేష్ఠిగారు ఉరవకొండలో బాలికా పాఠశాల స్థాపనార్థం 56 0 రూపాయిలు కిమ్మత్తు చేయు భూమిని, 5000 రూపాయిలు భవనమును అనంతపురం జిల్లాబోర్డు వారికి ఇచ్చిరి.

టి. ఆర్. దొరస్వామిగారి పత్నీ వియోగం

తిరుపతి, జూలై 1: లేదీ రాత్రి తిరుమల తిరుపతి దేవస్థానం మత సలహా సంఘాధ్యక్షులును న్యాయవాదులునూ అగు శ్రీ టి. ఆర్. దొరస్వామిగారి భార్య శ్రీమతి టి. కె. రంగమ్మగారు స్వర్గస్థులైరి. స్వ. వి.

మానసస్థాంకేసు కొట్టేశారు

గోలకొండ మత్రి ఖమ్మం పిలేఖరి డిసెంబరు 6 వ తేదీ ఆసుపత్రికలో సుందరబాకేసు ఆడవారి గేటుముద్ద మేసేటరు బైరా మగవాకుంటారు. ఇట్టివర్యలు మాస్పపలేను అంటూ ఒకవార్త ప్రకటించాడు మేజిస్ట్రేటుగారు ఈ వ్రాత తమకు మానసస్థాం కలగజేయుచున్నదని, ఏడుగురు వ్యక్తులపైన క్రిమినల్ దావావేశారు. ఈకేసు దాదాపు 6 మాసాలు నడిచింది. ఈ 1 వ ఖమ్మం మేజిస్ట్రేటుగారు కేసు కొట్టివేశారు.

పాలుదొరకడంలేదు

హొసపేటలో బొత్తుగా పాలుదొరకడంలేదు. ఈపాలసమస్యను పరిష్కరించడానికిగాను స్థానిక పురపాలక సంఘంవారు ఒక కమిటీని యేర్పాటుచేసినారు.

జూలై 1 వ తేదీన జరిగిన పురపాలక సంఘ సమావేశములో ఈ నగరమున రెండవ రేడియో, ప్రజల సౌకర్యార్థం, ఏర్పాటు చేయడానికి తీర్మానించబడినది.

సాంబమూర్తి కమిటీ
రాయలసీమ సంచారం ముగింపు
బొంబాయి నిధికి ట్రస్టు బోర్డు నియామకం

గుంటూరు, జులై 2: రాయలసీమలో తరచు ఏర్పడుచున్న క్షామమువల్ల ప్రజలకు కలుగుచున్న బాధలకు శాశ్వత తరణోపాయములను కల్పించు నుద్దేశ్యముతో బొంబాయి రాయలసీమ క్షామనివారణనిధి సంఘం తరపున బులుసు సాంబమూర్తి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, వి. నారాయణమూర్తి, కె యల్. యన్. సోమయాజులు, కె. పున్నయ్య మున్నగువారు గలవారం చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలలో సంచారమొనర్చి, రాయలసీమ ప్రముఖులగలసుకొని, కుటీర పరిశ్రమల నిర్మాణమునకు వివిధ ప్రాంతములందు గల యవకాశములు తెలుసుకొని, అట్టిపరిశ్రమల స్థాపనకు తగుమైన ఏర్పాటులజేసి గత 30 వ తేదీ రాత్రి ఇచటకువచ్చిరి. నేతి వెంకటాచలపతిగారు ఈ కమిటీ సభ్యులను ఇచట కలుసుకున్నారు.

నిన్న దేశభక్త వెంకటప్పయ్య పంతులు గారియింటిలోకమిటీ సమావేశముజ రిగింది. కమిటీవారు చేసిన పనులనుగురించి, తయారుచేసిన స్కీముల వివరములనూ దేశభక్తునకు కొలకపరచిరి. బొంబాయి రాయలసీమ ఫామిన్ రిలీఫునిధికి ఒక పాలకవర్గమును ఏర్పాటు చేయుటకు తీర్మానించబడెను. ఈ ట్రస్టుబోర్డు సభ్యులు గాబులుసు సాంబమూర్తి, దేశభక్త కొండా వెంకటప్పయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఎ. రాయప్ప, ఎలూరి యెల్లయ్య, కె కోటిరెడ్డి, శ్యామల్దాస్ గాంధి, దివాన్ బహదూర్ నారాయణరావు వి. శామనా, సి. నాగేశ్వరరావు గార్లను బొంబాయి కమిటీకి సిఫార్సుచేసిరి.

సాంబమూర్తి కమిటీవారు సూచించిన స్కీములు కూడా వెంకటప్పయ్యపంతులు గారు గావించిన కొద్దిసూచనలతో ఆమోదింపబడెను. కమిటీవారు తమపూర్తి నివేదికను తయారుచేసినారు. నివేదికపై కమిటీ సభ్యుల సంతకాలుకూడా అయినవి.

హిందుపురం సేవా మందిరములో వెస్వెంటసేఖాదీ విద్యాలయమును స్థాపించుటకు ఈ విద్యాలయానికి ప్రధానాచార్యులుగా నియమించుటకు తీర్మానించడమైనది.

అనేక స్కీములకు అవసరమైన 57,000 రూపాయిలను వేరుగా ప్రత్యేకించి ఆమోదార్థం బొంబాయి కమిటీకి సిఫార్సు చేసిరి. ఇంకా పరిశీలన జరుగవలసిన స్కీములను గుర్తించి వెంటనే విచారణలు చేసి వివరాలు తయారు చేయించవలసిందిదని వేమూరి నారాయణమూర్తిగారిని కోరిరి.

పని ముగియుటతో సాంబమూర్తి కమిటీ సభ్యులు తమ తమ ప్రాంతములకు వెళ్లిరి.

సంధ్యాల కార్యక్రమం

సంధ్యాల, జూలై 1: సాంబమూర్తి కమిటీవారు గత 29 వ తేదీన ఇచటికి వచ్చిరి. కె. నరసింగరావు, పెబ్బూరి యల్లయ్య శ్రేష్ఠి మున్నగు స్థానిక ప్రముఖులు కమిటీ సభ్యులకు స్వాగతమిచ్చిరి. కర్నూలుజిల్లాలో కుటీర పరిశ్రమల కేంద్రములను స్థాపించు విషయమై సమాలోచనలు జరిగినవి.

మార్కాపురం తాలూకా యర్రగుండపాలెం ఫిర్కాలో స్వయం సంపన్నమైన ఖాదీ ఉత్పత్తి కేంద్రమును ఏర్పాటు చేయుట కవకాశములు గలవని నిర్ణయింపబడెను. ఇందుకుగాను 2,000 రూపాయిలు మంజూరు చేయవచ్చునని బొంబాయి కమిటీకి సిఫార్సుచేసిరి. ఇదిగాక ఆ ప్రాంతంలో సరియైన నీటి సప్లయి లేనందున ప్రత్యేకముగా నూతులు త్రవ్వించుటకు గాను 5,000 రూపాయిలు మంజూరు చేయవలసిందని కూడా ఈ కమిటీవారు సూచించినారు.

పత్తికొండ ప్రాంతానికి వేరుగా మరొక 5000 రూపాయిలను సిఫార్సు చేసిరి. పాణ్యంనుంచి బంగనపలి సంస్థానం వరకూ వున్న ఔకు ప్రాంతాల్లో కేంద్ర స్థాపన విషయమై మరికొంత విచారణ జరుగువరకూ నిలుపుదల చేయడం మంచిదని కమిటీవారు తీర్మానించినారు. కాని ఈ ప్రాంతంలో 15,000 తాటిచెట్లున్నవనీ, కుటీర పరిశ్రమలు ఏవీ లేవనుచు ఇన్నీ వృథా అవుతున్నాయనీ, ఇందుకుగురించి విచారణచేసి ఒక స్కీమును తయారుచేయ వలసిందని, వి. నారాయణమూర్తిగార్ని కోరుచూ తీర్మానించిరి.

పరిశోధనలను ఆచరణలో పెట్టాలి

బెంగుళూరు, జూలై 3:— ఇండియన్ సైన్సు ఇన్‌స్టిట్యూటు వార్షిక సమావేశంలో సర్ ఎం. విశ్వేశ్వరయ్యగారు మాట్లాడుతూ శాస్త్రపరిశోధనా ఫలితాలను ఆచరణలో పెట్టడం ప్రధానవిషయమన్నారు. పరిశోధనలకు పరిశ్రమలకు వున్న సంబంధాన్ని ఇప్పుడు అట్టే గమనించటం లేదనీ అది అవసరమనీ- ఈ లోపాన్ని ప్రభుత్వంవారే తీర్చాలనీ అన్నారు.

పోలోట్స్కీ ఖాళీ

లండన్, జూలై 4: వైట్‌రష్యాలోని పోలోట్‌స్కీను నాజీలు ఖాళీచేసినారని జర్మనీ వార్తాసంస్థ ప్రకటించింది.

స్త్రీల ఎ. ఆర్. పి. శాఖ
ఏలూరులో ప్రారంభం

ఏలూరు, జూలై 1: ఈ పురమందలి స్త్రీలలో ప్రాథమిక చికిత్స, పారిశుద్ధ్యము, గృహనిర్వహణము, సంగీతము, నృత్యము, కుట్టుపని, చేతిపరిశ్రమలు మున్నగునవి వ్యాప్తి యొనర్చి సాంఘికసేవను ప్రోత్సాహపర్చుని మిత్తము స్త్రీల ఎ. ఆర్. పి. శాఖ నొకదానిని స్థాపించుటకు నేటి సాయంకాలము పురపాలక సంఘ భవనమున జిల్లాకలెక్టర్ శ్రీ రా॥బి॥ టి. ఎస్. రాజమయ్యగారి అధ్యక్షతను స్త్రీల బహిరంగసభ యొకటిజరుపబడెను.

సభయందు అధ్యక్షుడు ఈ శాఖను స్థాపించు యుద్దేశములను వివరించి ఈశాఖ కార్యక్రమము నిర్వహించుటలో ప్రభుత్వమువారు ఒక నిపుణురాలైన యుపాధ్యాయినిని నియమించి, ఆమెకు ఈశాఖ కార్యాలయమునకు అగు ఖర్చు భరించెదమని తెల్పిరిగాన, ఈ పుర నారీమణులీ సదవకాశమును వినియోగించుకొని, తమ బీద సోదరీమణుల సేవ గావించవలసినదని తెల్పిరి.

అనంతరము, ఈ పురమందు స్త్రీల ఎ. ఆర్. పి. శాఖ నొకదానిని స్థాపించుటకు తీర్మానింపబడెను. ఆ శాఖకు శ్రీమతి శాంతి సరస్వతి లీడరుగను, శ్రీమతులు దామరాజు కమలమ్మగారు, శ్రీమతి కృష్ణయ్య శెట్టి సతీమణిగార్లు డిప్యూటీ లీడర్లుగను, శ్రీమతులు మద్దిసెట్టిసతి, ఎల్. ఓ. ఆర్. జోసెఫ్‌సతి, మోతే కృష్ణారావు సతి, వేనుంట పార్వతీశ్వరమ్మ, ఆరన్ సతి, పులవర్తి ఆండాళ్ తాయారమ్మ, ఎం. జి. శారదాంబ, బుర్రుసుప్రకాశమ్మ, మిస్ మాయర్‌గార్లు కార్యనిర్వాహకవర్గముక్రిందను, ఈ శాఖ నిర్వహింపవలసిన 12 శాఖలకు 12 మంది సబ్ లీడర్లుగ నూ, ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

కాంగ్రెసువాది అరెస్టు

భీమవరం, జూలై 2; కాంగ్రెసువాదులు శ్రీ పెద్దాడ రామచంద్రరావుగారిని వీరవాసరం పోలీసువారు అరెస్టుచేసి, ఈ వేళ భీమవరం తీసుకవచ్చినారు శ్రీ రామచంద్రరావుగారిని ఈ తెల్లవారుఝామున భీమవరం రైల్వేస్టేషనులో అరెస్టు చేసినట్లు తెలిసినది.

పాఠశాల ప్రారంభోత్సవం

భీమవరం రైల్వే కాలనీ ఎయిడెడ్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు ప్రారంభోత్సవము శ్రీ ఉప్పులూరి సత్యనారాయణ (డిస్ట్రిక్టు మునసబు) మూర్తిగారి అధ్యక్షతను జరిగినది శ్రీ దర్భా వెంకట్రామయ్యగారు (సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరుగారు) సభను ప్రారంభించినారు.

ధాన్య సేకరణ

నిడుదవోలు, జూలై 2: వంగోలు సబ్‌కలెక్టరుగారు శ్రీ ఆర్. సి. జోషి యిచ్చటవున్న మిల్లులవారికి చుట్టుగ్రామములనుంచియే, యే మిల్లుకు ఏ గ్రామముల నుంచి ధాన్యం సప్లయి కావలసినది నిర్ణయించిరి. 4 మిల్లులకు ధాన్యం సప్లయి అగునట్లు యేర్పాటు చేసినట్లు తెలిసినది

చెరుకుపల్లి మిల్లుకుంచి 60 టన్నుల బియ్యం కన్నమనూరుకు ఎగుమతి చేయబడినట్లు చెప్పిరి.

'వడ్డె స్త్రీలు విధిగా రెవికలు ధరించాలి'

హోసపేట, జూలై 2:—ఈ తాలూకా వడ్డు గ్రామమునందలి వడ్డెవారు మత్తిపల్లి రాఘవేంద్రాచార్యులుగారి అధ్యక్షతక్రింద సమావేశమై వడ్డె స్త్రీలందరూ విధిగా రెవికలను తొడుక్కోవాలని హెచ్చరించుచూ తీర్మానించిరి

బళ్లారి మండల వడ్డెవారి ప్రథమ మహాజనసభను జరుపుటకు తీర్మానించిరి.

వడ్డెవారందరూ, తమ ఇంట వివాహములు జరుగు సందర్భమున వడ్డెసంఘమునకు ఇరువక్షములవారూ చెరి పోక అయిదు రూపాయిలు విరాళము ఇవ్వవలసిందని కోరుచూ మరో తీర్మానం చేయబడింది

చక్కెరమిల్లుకు చెరుకు

హొసపేట చక్కెర మిల్లుకు చెరుకు సప్లయికిగాను, హొసపేటకు 5 మైళ్ల దూరములో గల మాగాణి భూములలో చెరకుమాత్రమే వేయవలయునని చెరుకు కంట్రోలు నిబంధన క్రింద ఉత్తరువులు జారీచేయ ప్రభుత్వంవారు నిర్ణయించుకొనినట్లు తెలియుచున్నది. ఇతర ప్రాంతములందు మాగాణి పంటగా పండించవలసి వుంటుందని రైతులను హెచ్చరించుచూ కూడ ఉత్తరువులు చేయనున్నట్లు తెలియుచున్నది.

మద్రాసు గవర్నరుగారి హంపీయాత్ర

హొసపేట: జూలై 26 తే మద్రాసు గవర్నరుగారు హంపి శిథిలములను దర్శించుటకుగాను యీవటకు రానున్నారని తెలియుచున్నది.

బుద్ధిమంతుని పద్ధతి

ఒక పరిశ్రమకు, యంత్రాలు ఎంత అవసరమో, కావలసిన ఉపకరణాలుకొనే బుద్ధిమంతుడయిన డైరక్టరుకూడా అంతే అవసరం. తోలు, లోహం, కొయ్య పరిశ్రమలలో తయారయిన అన్ని వస్తువులకూ అజాక్సువారి శ్రేష్ఠమయిన పూత చిత్రిక సాధనాలను ఉపయోగించి నట్లయితే మెరుపు ఎక్కువగా కనిపించును.

ఫ్లింట్ (ఇసుక)
గార్నెట్
ఎమెరీ
అజాక్సైట్ పేపరు
గుడ్డ
డిస్కులు
రోల్సు
బెల్టులు
టేపులు
వగైరా., వగైరా.

అజాక్స్
ప్రొడక్ట్స్ లిమిటెడ్
106, ఆర్మీనియన్ స్ట్రీట్
మద్రాసు.

మేనేజింగు యేజంట్లు:
మురుగప్ప అండ్ సన్సు

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
మార్షల్ సన్స్ అండ్ కో (ఇండియా) లిమిటెడ్.
పోస్టుబాక్సు నెం. 141 : : మద్రాసు.

A.S.—K 10

ఏమి జరుగుచున్నాసరే — అక్కడకు
తయారవుతాడు!
"ముటికివలని అపాయము నుండి" కాపాడబడుచున్నాడు

ఎక్కడ యేదమాషాలుగాని, పోట్లాటలుగాని జరుగుచున్నాసరే అక్కడికి ముందుపోయి హాజరవుతాడు! బాలుడెచటకు పోయినది తల్లికి తెలియదుగాని వాడు తిరిగి యింటికి వచ్చునప్పుడు ఒళ్లంతయు మసి పూసినట్లుండునని ఆమెకు నిశ్చయముగా తెలియును. ఆమెచే బోధింపబడిన లైఫ్‌బాయ్ అలవాటుచే వాడు "ముటికివలని అపాయమునుండి" రక్షింపబడుచున్నాడని తెలియకపోయిన ఎడల ఆమెయెంత ఆదుర్దాపడియుండునో.

ముటికిలో క్రిమి. కీటకములు పుట్టుచుండుట. అవి యెంత అపాయకరమైనవి చాల సంవత్సరములకు పూర్వమే వైద్యుడు చెప్పియున్నాడు. ప్రతిదినము లైఫ్‌బాయి సబ్బుతో స్నానము చేయించిన యెడల బిడ్డలను యిట్టి అపాయమునుండి కాపాడవచ్చునని చెప్పియున్నాడు. లైఫ్‌బాయి ప్రత్యేకమైన విషనాశనశక్తి గలిగినది. హిందు దేశములోకల్లా ఆరోగ్యమును రక్షించగల మూలవస్తువు లైఫ్‌బాయి సబ్బులోమాత్రమే వున్నది — ఇదే లైఫ్‌బాయిని లోకమందంతను ప్రఖ్యాతికి తీసుకువచ్చినది.



ఇప్పుడు మైనపు కాగితంలో వచ్చుచున్నది

లైఫ్‌బాయ్
మంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది
ఇది మంచి అలవాటు

L. 48-169 TL LEVER BROTHERS (INDIA) LIMITED

శుద్ధ గనోక్వెల్ అన్నిచోట్ల దొరకును
అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును.
ఈశ్వద ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

కాంగ్రెసు నేతకుని కొట్టినందుకు అరెస్టు

రాజషాహి, జూలై 2: ఈ వూళ్లో అతుల్‌చంద్ర చక్రవర్తి అనే కాంగ్రెసు నేతకుని బుధవారంరాత్రి రోడ్డు మీద కట్టుకు కొట్టారనే ఆరోపణకై 16 గురిని అరెస్టుచేశారు. చక్రవర్తి గారు స్థానిక ఆసుపత్రిలో ప్రాణాపాయస్థితిలో వున్నారు.

బెంగాలు మంత్రివర్గం

కలకత్తా, జూలై 1: అబ్దుల్‌హాకీ, మరి 8 మంది ముస్లిం శాసనసభ్యులు ప్రభుత్వ ప్రత్యర్థివర్గంలో చేరారు. ఆహార మంత్రి ప్రస్తుత మంత్రివర్గం పరిష్కరించలేక పోయిందనీ, సెప్టెంబరు ఎడ్యుకేషను బిల్లును అసెంబ్లీలో కడవరకు వుంచక, అసెంబ్లీని రద్దుచేయించుకొని మంత్రివర్గం పారిపోయి దనీ ఈ సభ్యుల ఫిర్యాదు,

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

'కల్పక' బట్టల సబ్బు

"పరిశుభ్రతను మించిన భాగ్యంలేదు."

"కల్పక స్పెషల్ సబ్బు"తో ఉతికి
మీ బట్టలను పరిశుభ్రపరచండి.
న్యాయమైన కల్పకసబ్బు అందరికీ
ఇష్టమయినది

KALPAKA OIL MILLS, LTD.,
Edacochi P O. (Cochin)

4 విషయములు -

కళాసిరా

శ్రేష్ఠతకు

ఏ పాపులోనైనా దొరకును

* శాశ్వతముగా నుండును.
* ధారాళముగా ప్రవహించును.
* త్వరగా ఆరును.
* అడుగున మురికి చేరదు.

ఎస్. విశ్వనాథం అండ్ కో.,

44, బందరువీధి, — — మెయిన్ రోడ్డు,
మదరాసు. — — విజయనగరం.



ధాన్యంధరల కంట్రోలు

పశ్చిమగోదావరిజిల్లాలో ధాన్యం ధరల కంట్రోలు మే 10 వ, తేదినుంచి అమలులోకి వచ్చింది. ఈ కంట్రోలుప్రకారము ధాన్యము

సన్నములు మణుకు 1 కి రు 7-12-0.
మతకలు ,, 5-12-0.

గరిష్ట ధరగా నిర్ణయించారు. ఈ ధరలు సంచితో సహా వర్తకులు సంచికొరతు మణుకు 1 కి రు. 0-8-0 తగ్గించవచ్చునని కూడా నిర్ణయించారు.

ధాన్యం బస్తా 1 కి రెండు మణుకులు పడుతుంది. అనగా బస్తా ధాన్యము సంచితో సహా సన్నములు రు 11-14-0 సన్నమతకలు రు 11-8-0 యున్న కొనవచ్చును. కాని వర్తకులు ఈ రేటుకు కొనటం లేదు. మణుకు 1 కి రు 0-8-0 చొ॥ రెండు మణుకులకు రు 1-0-0 తీసివేసికొంటున్నారు. అనగా మతకలు రు 10 8-0 సన్నములు రు 10-14-0 కును కొంటామంటున్నారు. కాని ఏ వర్తకుడున్ను ఒక సంచి ఒకమణుకు ధాన్యంకు మాత్రమే ఉపయోగించరు. సంచికి రెండుమణుకుల ధాన్యం పట్టుబడిచేస్తారు. పైగా సంచుల తోనే ధాన్యం సప్లయిచేస్తాము అని రైతులపట్టుబడితేమ 1 కి కు 0-8-0 సంచి ఖరీదుక్రింద మినహాయించుకొనే అనకాశం గవర్నమెంటు ఉత్తర్వు ప్రకారం ఉండినా వర్తకులు మణుకు 1 కి రు 0-6-0 చొ॥ మినహాయించి కొనుక్కొంటున్నారు. కలక్టరుగారి నిర్ణయంలో లోపంవుందని యిదే రుజూచేస్తోంది. పైగా సంచికొరకంట్రోలు ధర అయిన రు 23-8-0 లకు (సంచిగాక) బియ్యం సప్లయి చేసినప్పటికి వర్తకులకు నష్టం రాకుండా వుండేటందుకు బస్తాకు సంచి ఖరీదు 0-8-0 మాత్రమే మినహాయించుకోవలసినదని అనకాశం గవర్నమెంటు ఉత్తర్వు ప్రకారం ఉండినా వర్తకులు మణుకు 1 కి రు 0-6-0 చొ॥ మినహాయించి కొనుక్కొంటున్నారు. కలక్టరుగారి నిర్ణయంలో లోపంవుందని యిదే రుజూచేస్తోంది. పైగా సంచికొరకంట్రోలు ధర అయిన రు 23-8-0 లకు (సంచిగాక) బియ్యం సప్లయి చేసినప్పటికి వర్తకులకు నష్టం రాకుండా వుండేటందుకు బస్తాకు సంచి ఖరీదు 0-8-0 మాత్రమే మినహాయించుకోవలసినదనీ, సెప్టెంబరు ఎడ్యుకేషను బిల్లు అసెంబ్లీలో కడవరకు వుంచక, అసెంబ్లీని రద్దుచేయించుకొని మంత్రివర్గం పారిపోయి దనీ ఈ సభ్యుల ఫిర్యాదు,

కనుక యింతటినుంచీ, పైన నిర్ణయించిన 92 వ రూలు మరతులకు లోబడిన ఆదాయంగల పద్మశాలి విద్యార్థులందరు తమ ప్రవేశ దరఖాస్తులలో "పద్మశాలి" యని స్పష్టముగా వ్రాసుకొని, అర్థజీత సౌకర్యమును తప్పకుండా పొందవచ్చును."

మిల్లుదార్ల లాభాలు తగ్గించగల్గుతుంది

ప్రభుత్వముచే రిక్విజిషన్ చేయబడిన ధాన్యమును రైతులు తమ సహకార సంస్థయగు గుంటూరుజిల్లా కో ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషనుద్వారా బియ్యముగా సప్లయిచేయగా ధాన్యపు బస్తా 1 కి 0-8 0 మొదలు 0-11-0 వరకు అదనపు రేటు వచ్చుచున్నది. నిడుబ్రోలు రైతులు 1261 బస్తాలను (166 పౌనులవి) మిల్లు చేయించగా 612 బస్తాల బియ్యము (246 పౌ గలవి) 180 పౌనులు మెరికలును, 2 బస్తాల 93 పౌ. (205 పౌ. గలవి) నూకలును 66 బస్తాల 26 పౌ. (112 పౌ. గలవి) తవుడును, 22 బస్తాల చిట్టు (112 పౌ గలవి)ను మొత్తం రూ 15,781లు విలువగల సరకు దిగుబడి వచ్చినది. మొత్తం మిల్లింగు గోతాలు ఫెడరేషను కమిషను యితర ఖర్చులు రూ 1081 అయినవి నికరం రూ 14,700 లు మిగిలినవి. అనగా బస్తా 1 కి రూ 11-10-6 లు గోడౌను లవద్ద గిట్టుబాటు అయినవి.

కొండమూడి రైతులు 1594 బస్తాలను మిల్లుచేయించగా బియ్యం 790 బస్తాల 177 పౌనులు (246 పౌ. గలవి) మెరికలు 11 బస్తాల 158 పౌనులు (205 పౌ గలవి) తవుడు 81 బస్తాలు (112) చిట్టు 14 బస్తాల 28 పౌ. (112 పౌగలవి)లు మొత్తం రు. 20,222-8-4 విలువగల దిగుబడివచ్చింది. మొత్తం మిల్లింగు, గోతాలు యితర కర్చులు రూ. 1541-0-0 లు అయినవి. నికర ఆదాయం 1594 బస్తాలకు రు. 18,683/- లు. అనగా బస్తా 1-కి రూ. 11-11-6 ల గోడౌనువద్ద గిట్టుబాటయినది.

రైతులు ప్రభుత్వమునకు బియ్యమునే ఫెడరేషను ద్వారా సప్లయి జేయగలిగినందువలన బస్తా 1-కి 0-11-0 లు అదనపు రేటు లభించుచున్నది. యీ అవకాశాన్ని తీసికొని రైతులు సహకార ఫెడరేషనులో సభ్యులుగాజేరి తమ ఆర్థికాభివృద్ధిని పెంపొందించగోరుచున్నాము. యిప్పుడు దోనెపూడి గ్రామరైతుల ధాన్యము 5,000 బస్తాలు కొల్లూరులో మిల్లుచేయించుచున్నాము.

ఈ పై అనుభవఫలితంగా బియ్యపు ధర హెచ్చించకుండానే పట్ల బస్తా 1-కి కనీసపు ధర గోతాముగాక రు. 11-8 0 చొప్పున ప్రభుత్వము నిర్ణయించవచ్చు. ఈ విషయమున ఫెడరేషను అధ్యక్షులు, శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు జిల్లా కలెక్టరుగారికి మెమొరాండంద్వారా తెలియపరచియుండిరి. కలెక్టరుగారి ధరల నిర్ణయము మిల్లువారికి హెచ్చునష్టమని మిల్లు సంఘ అధ్యక్షులు ప్రకటించుట సాహసము, ఆశ్చర్యము గాదా!

స్వల్పంగా బియ్యపు ధర హెచ్చించినట్లయితే పట్ల బస్తా 1 కి రైతులు రైతు సంఘాలు కోరుతూ వున్న కనీసపు ధర రు 12/- లు ప్రజలకు కష్టం కలుగకుండానే నిర్ణయించ వచ్చునని రుజువగుచున్నది. కాన ప్రభుత్వం త్వరలోనే ఫెడరేషను సూచనల ప్రకారం ధరలను మార్పు చేయవలయును.

వెనిగళ్ల సత్యనారాయణ,
ప్రచారకుడు. గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ మర్కెటింగ్ ఫెడరేషన్.

పట్టణశాలి విద్యార్థులు అర్థజీత సౌకర్యం

అఖిలభారత పద్మశాలి యువజన సంఘాధ్యక్షులు శ్రీ తాడిపర్తి శ్రీకంఠము, బి ఏ ఎల్. ఎల్. బి. గారు యీ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

"మదరాసు ఎడ్యుకేషనల్ రూల్సులోని 92 వ రూలు ప్రకారం బాకవర్గ కులమునకు చెందిన హైస్కూలు విద్యార్థి యొక్క తండ్రి లేక సంరక్షకుని ఆదాయంగాని, జీతంగాని సంవత్సరమునకు రూ 720 లకు మించకపోయినచో అట్టి విద్యార్థి అర్థజీతము మాత్రమే చెల్లించి చదువుకొనుటకు అర్హతకలిగియున్నాడు. (కాలేజీవిద్యార్థి విషయంలో మాత్రం అట్టి సంవత్సర ఆదాయంగాని జీతంగాని రు 1080 లకు మించకూడదు.) అట్టి అర్హతగల బాకవర్గకులము పట్టికను మదరాసు ఎడ్యుకేషనల్ రూల్సుయొక్క 17 ఏ అనుబంధములో ప్రకటింపబడి యున్నది.

ఇటీవల మదరాసు విద్యాశాఖా డైరెక్టరుగారు తమ 12.8-1940 తేదీనాటి ఆర్. సి. నెం 2325-ఇ. 40 ప్రొసీడింగ్సులో పద్మశాలీయులుకూడ మదరాసు ఎడ్యుకేషనల్ రూల్సులోని 92 వ రూలు క్రింద అర్థజీతమునకు అర్హత గలిగియుండురని ప్రకటించియున్నారు. హైస్కూలు కాలేజీ అధికారులు ప్రొసీడింగ్సును బాగుగా గమనించకపోవుటవల్ల చాలమంది పద్మశాలి విద్యార్థులు అర్థజీతం విషయంలో యిబ్బందిపడుచున్నట్లు మాకు తెలియుచున్నది.

కనుక యింతటినుంచీ, పైన నిర్ణయించిన 92 వ రూలు మరతులకు లోబడిన ఆదాయంగల పద్మశాలి విద్యార్థులందరు తమ ప్రవేశ దరఖాస్తులలో "పద్మశాలి" యని స్పష్టముగా వ్రాసుకొని, అర్థజీత సౌకర్యమును తప్పకుండా పొందవచ్చును."

పిఠాపురం తాలూకా రైతుల ఇబ్బంది

యేలేరుఅనే పెద్దకాల్వయొక్క పుపకాల్వవల్ల ఏర్పడిన గొల్లకండి అనే కాల్వనీటికల్ల పిఠాపురం తాలూకాలోని గొల్లప్రోలు యస్టేటుకు సంబంధించిన 8 గ్రామాలు, పిఠాపురం యస్టేటుకు సంబంధించిన 18 గ్రామాలు, ఉప్పాడ యస్టేటుకు సంబంధించిన 3 గ్రామాలు సాగు అవుతాయి. గొల్లకండి కాల్వద్వారా నీరు వస్తేనే ఈ గ్రామాలు పండుతాయి. ఈ కాల్వకు కిర్లంపూడి, కోలంకయస్టేట్లవారు నాదాయుడువూసాం, రేపుమానుగండి అనే కాల్వల మొగకున్న, పూరకాల్వ, వాలుకాల్వల మొగలోనున్నూ, పట్టి, రాతికట్టడములు కాల్వకు అడ్డుగా కట్టి చుట్ట ఫలితంగా గొల్లకండికాల్వకు సకాలంలో సక్రమంగా నీరువచ్చే అవకాశాలు పోవుటవల్ల పైప్రాయబడ్డ గ్రామాల ఆయకట్టు యిసుమారు 50 వేల యకరాల పంటకు ప్రమాద పరిస్థితి యేర్పడింది. పిఠాపురం తాలూకా ప్రభుత్వ లెఖ్ఖల ప్రకారమే కొరత తాలూకా. ఈ యాభైవేల యకరాల్లో పంటకు నష్టము వస్తే పరిస్థితులు ఎలా వుంటాయో, యెంత దారుణంగా వుంటాయో వేరే వ్రాయ నక్కరలేదు.

కనుక ప్రభుత్వము వెంటనే రాతికట్టడముల ఫలితంగా రివాజుగా వచ్చే నీటికి ఆటంకం కలుగుట ఫలితంగా వచ్చేనష్టాన్ని గమనించి తగుచర్యతీసుకోవాలి. పిఠాపురం మహారాజా గొల్లప్రోలు ఉప్పాడ యస్టేట్ల జమీందార్లు తక్షణం తగు చర్య తీసుకోవాలి. కోలంక యస్టేటువారు ప్రజలయొక్క ఆహారసమస్యను గమనించి పంటనష్టం గల్గకుండా వుండేటట్లు వెంటనే అడ్డకట్టలను తొలగించాలి రైతులు నూటికి నూరు పాళ్ళు తమ సంఘంలో చేరి సంఘబలం ద్వారా తమ న్యాయంకోసం తీవ్ర ఆందోళన చేయాలి.

కె. బుల్లిరాజు,
తూర్పు గోదావరిజిల్లా, కార్యనిర్వాహక వర్గ సభ్యుడు.

ఈనాము రైతులు ఓపికపట్టాలి

ఈనాముగ్రాంటు సమయానికి మైదరు ఈనాములు గాని, పోరంబోకులు గాని ఉన్న ఎడల అట్టి ఈనాము గ్రాంటులు మద్రాసు ఎస్టేటులాండు అక్టు సెక్షను 3, క్లాజు 2, డి, ప్రకారం ఎస్టేట్లు కావనియూ, అండ్రికలు పూర్తి ఈనాము గ్రాంటులు కావనియూ, మద్రాసు హైకోర్టువారి రిటీవల యిచ్చిన తీర్పువల్ల ఈనాములరైతుల కష్టాలు హెచ్చాయి. ఈనాముదార్లు అప్పుడే వందలకొద్దీ దావాలు వేసి రైతులను కోర్టుల కీడ్చుచున్నారు. రిటెన్యూ కోర్టులలోని కేసులకు సివిల్ కోర్టులకు మార్చుకోటానికి పిటీషనులు పెట్టారు. వీటన్నిటికీ భయపడి అప్పుడే కొందరు ఈనాము రైతులు ఈనాము దార్లకు డబ్బిచ్చి రాజీపడుచున్నట్లు వార్తలు వస్తున్నాయి ఈనాము రైతు సోదరులకు నా మనవి ఏమంటే, తొందరపడి ఈనాము దార్లకు డబ్బిచ్చి రాజీలు చేసుకో నవసరములేదు ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘము, ఇతర పెద్దలతో కలసి ఎస్టేటు లాండు అక్టును సవరించి, రైతులకు పూర్తిన్యాయము కలుగజేయటానికి మద్రాసు ప్రభుత్వము వద్దకు రాయబారము త్వరలో వెళ్లనున్నది. ఈనాము రైతులందరూ సభలు జరిపి తీర్మానాలద్వారా పై అక్టులో సవరణ వెంటనే తేవలసిందని కోరాలి. ప్రభుత్వంపై నత్తిడి తెచ్చి విజయాన్ని పొందాలి. అంతేగాని తొందరపడి ఈనాము దార్లతో రాజీపడవద్దని కోరుచున్నాను.

సం॥ ప్రసాదరావు,
ఆం॥ రా॥ రైతుసంఘం ప్రధానకార్యదర్శి

యం. యస్. యం. రైల్వే పనివారల సంఘం రజతోత్సవం

జూలై 21, 22, 23, తేదీలు జూలై 44 వ పాకాలలో జరగు ఈ వుత్సవ సందర్భమున కరువుతో బాధపడుతున్న బీదల కన్నదానముచేయబడుచుంది ఇందుకుగాను కార్మికుల వద్దనుండి, ప్రజల వద్దనుండి ఈ సంఘము తరఫున విరివిగా చందాలు వసూలు చేస్తున్నారు. పాకాల వర్తకులు కొంతమంది చందా లిచ్చుటకు బదులుగా అన్నదానమునకు కావలసిన కొంత సరుకును సప్లయి చేస్తామన్నారు 23 వ తేదీ జరుగు బహిరంగసభకు కామ్రేడ్ మహమ్, యస్. యస్. రైల్వే పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి అధ్యక్షత వహిస్తారు. కామ్రేడ్ అబ్దుల్లా, యం. యస్ యం. పనివారల సంఘ ఉపాధ్యక్షులు ఈ సంఘం తరఫున ఇరవదివిరు సంవత్సరముల నుండి పనివారలు సాధించిన విజయాలను గూర్చి, భారతదేశ రైల్వే కార్మికుల పరిస్థితులను గూర్చి మాట్లాడుతారు. కనుక ఈ వుత్సవములో కార్మికులు, ప్రజలు ఎల్లరూ పాల్గొని జయప్రద మొనర్చాలని ప్రార్థిస్తున్నాము.

వెంకట్యాల వెంకటేశ్వరరావు,
అగ్గనైజింగ్ సెక్రటరీ.

సంగీతకళ: అభ్యున్నతి పథము

సర్ సి. పి. ప్రసంగము

చెన్నపురి, జూలై 4: మద్రాసు విశ్వవిద్యాలయమువారు గనమతిగల సంగీత శిరోమణి కోర్సును నిన్న సాయంత్రం కళాక్షేత్రమున అడయారులో సర్ సి పి రామస్వామయ్యగారు ప్రారంభించిరి. శ్రీమతి రుక్మిణీదేవి స్వాగతవచనముల దెలిపెను. డా॥ కజిన్సుగారు సందేశముల చదివిరి.

సదివోత్తమ సర్ సి. పి. రామస్వామయ్యరుగారు సంగీత శిరోమణి కోర్సును ప్రారంభిస్తూ ఇట్లా చెప్పారు: రసగ్రహణమునకు గుణదోష విమర్శకునూ పామరుడికిగూడా అధికారంవున్నది. నేనుగూడా ఒక పామరణ్ణే పామరుడిగానే ఒకప్రశ్న వేస్తున్నాను. సూక్ష్మాతిసూక్ష్మమైన స్వర విధేదములతో ఒప్పారు నీ రాగసుధారసమును గ్రోలెడు భాగ్యము, ఒక్కరాణ్మందిరములకునూ, సంగీత సభలకును మాత్రమే దక్కవలెనా? అని. తొలంత భారతసంగీతము జానపదయుతమై, సర్వజన సులభమై పాశ్చాత్య దేశీయులకు చక్కని సంగీతమును బోలియుండెడిదనుమాట నిస్సందేహము. తిరుగుళ్ళులేక, అపాతమధురమై తేలతేలియలాడుచు మృదుత్వముతో విలసిల్లుటమే దాని ఆదరమునకు కీలకము ప్రస్తుతము ఉత్తర తరగతి సంగీతమును నడలచు పాశ్చాత్యులకు జర్మను, ఇటాలియను కవ్వు గీతములు వుండనే వున్నవి. శాస్త్రపరిచితి లేని జన సామాన్యమునకు ఏల వాటము, జానపదములు బయలుదేరినవి. అదియే అక్కడి విశేషము.

ఇప్పుడు మన నగరమున అనేక సంగీత సభలు విలసిల్లుచుండుట సంగీత మన్న అభిమానము హెచ్చుచున్నదన వచ్చును. ఈ సభలలో మంచి సంగీతము, అంతమంచిది కాని సంగీతమును మనము వినుచున్నాము. మారుమూల పాతపోకడను అపురూపరాగములు అన్నియు గొప్ప విశేష లక్షణముగ భ్రమించి భావించెదరు. కాని సులభగ్రాహ్యమైన దేసు ఖముగా వుండును. అని ఒక ప్రతీపకవి వాకొనియుండెను దక్షిణ భారతదేశమున ఉత్తమగానమును మనము పైకి తీసుకువచ్చినాము. అట్టి అమరగానమును అనుభవించగలవారి భాగ్యము నేమందుకు? గాని దాని అందమును పామరులందుకొనజాలరు. అది పామరులకు వుద్దేశింపబడలేదు. స్వరము పై స్వరమును, భావముపై భావమును, సంగతిపై సంగతినీ, క్రమింపగలిగి తన్మయులై తేలియాడు భక్తులకై ఆసంగీతము సృజింపబడినది. అది ఉత్కృష్టకళ. అది గొప్ప ప్రభావము కలది. కాని నాబోటి కొందరకు మూడుగంటల పాటకచేరీ ముగిసినమీదట చల్లనినీళ్లకై ప్రాణము తపించుచుండును. పండితులకూ, అనుభవగ్రహణ పారీణులకు వుద్దేశించిన సంగీతము పామరరంజకముకూడా జేయు పరిణామము ఇక్కడ ఎందుకు రాలేదా అని నేనడ్డాను వదుచుండును. కర్ణాటక సంగీతమున హిందూస్తానీ రాగములు వుండెనా లేవా అని చెప్పుటకు మనకు సమగ్రచరిత్ర లభించవలెను. 1784 సం॥లో సర్ విలియం జోన్సు అను పాశ్చాత్యుడు హైందవ సంగీత పద్ధతుల గూర్చి చర్చించి యుండెను. భారతసామ్రాజ్యము రెండువేల సంవత్సరములు అవిచ్ఛిన్నముగ సాగియుండినచో ఎన్నియో గ్రంథములు లభించి యుండెడివనెను. అవి లభించకపోవుటవలన ఆనాటికాలమున, ఆయా సంగీతములకు వుండెడు 'లంకెలు' మనకు లభించలేదు.

గత శతాబ్దిలో మహానుభావులైన కృతికర్తలను కన్న మనదేశము అదృష్టవంతమైనది. మూర్తిత్రయము (త్యాగరాజు, దీక్షితులవారు, శ్యామశాస్త్రి) స్వాతి తిరునాళ్ మున్నగు గానకళా కోవిదులు వుద్భవిల్లిరి. అట్టి అపూర్వపురుషుల మనము మరల చూడలేము. శివతాండవ నృత్యమునుగూర్చి మనపూర్వులు చెప్పిన శ్లోకము నాకు స్ఫురణకు వచ్చుచున్నది. అది ప్రదోష సమయము. ప్రాంతము కైలాసశైలము. శివుడు నృత్యముచేయుచున్నాడు. విష్ణువు మృదంగముపట్టినాడు. వాగ్దేవి వీణ మీటుచున్నది. లక్ష్మి అమృతగానము నాలాపించుచున్నది. ఇంద్రుడు మురళి మ్రోయించుచున్నాడు. ఆ విధమున రాగము, తాళము, అభినయము, భారత సంగీతమునందు ఇమిడియున్నవి. అట్టి సంప్రదాయ సంగీత పద్ధతుల అనుస్రుతిగ నిలబెట్టుచు, దానిని పైకి తీసుకువచ్చుటకు నూత్నమార్గాన్వేషణకు ఈ సంస్థ పూనుకొనవలెను. మానవుని హృదయ వేదన వెల్లడింపలే నిదికళ అనిపించుకొనదు. సంప్రదాయ సిద్ధమైన అనుస్రుతిగానమును పరిలించుకొన జూచువారు సంగీతకళకు మహోన్నతి కూర్చినవారౌదురు. ఆ సంగీతము వినటకు, గ్రహించుటకు చెవి అలవాటు పడవలెను. ఆధునిక అభిరుచులకు అనుగుణమగు విధమున పరిశోధనల సాగించవలెను. సామాన్యజనుల అందుబాటులోకి సంగీతమును పోతిపోయవలెను. స్వాతి తిరునాళ్ 11 భాషలలో పండిత పామర రంజకమగు కృతుల రచించెను. మన కర్ణాటక సంగీతమున కెవనైనదని ఎందుకు కొనము దానిని గ్రహించుటకు, నూత్న రుచులకు అవకాశము తీర్చిదిద్దుట మనకర్తవ్యము.

సంగీతము సర్వజనసమ్మతము గావలెనన్న శ్రోతల హృదయములను ద్రవింపలుగించవలెనియు, పాతరాగములు పట్టులూ పట్టుకుని మార్పుకిచ్చుటందని గానకళా కోవిదులు కాలానుగుణ్యముగ అనువర్తించవలెనని ఈ సంస్థ విధివిధాయిత్వ గాంచవలెనని రైటానరబిల్ శాస్త్రిగారు చెప్పారు.

సంగీత కళాసిద్ధి శ్రీ టి. వి. సుబ్బారావుగారు కాలోపాసనా నిష్ఠితమగు భారతీయ సంగీత ఉత్కృష్టతను తెలుపుచూ ఈ సంస్థ సార్థకమగునవలెనన్న ఎస్ ఎస్. ఎల్. సి. పరీక్షనిచ్చి తీరవలెనను నిబంధనను సడలించవలెనని.

ఈ సంస్థకు సర్ సి. పి గారు రూ 1500 విరాళమును ఇచ్చిరి.

శ్రీ షోడశనామ అఖండ సంకీర్తన సప్తాహ మహోత్సవము

ఈ నెల 6 వ తేది మొదలు 13 వ తేది గురువారం ఉదయ పర్యంతము మహామంత్ర సంకీర్తన సప్తాహ మహోత్సవము నెం. 24, నారాయణ మొదలిదీధిలో కలిరామన్న శ్రేష్ఠిగారి సత్రమునందు ఏడు దినములు అహోరాత్రము అఖండ షోడశనామోచ్చారణ భజన జరుపబడును

అడయారుకళాక్షేత్రమునందు 5 వ తేదీ సాయంకాలం 6-30 గ బ్రహ్మశ్రీ సంగీత విద్వాను కళానిధి మైగుర వరదాచారిగారి గాత్రం పరూరు అనంతరామయ్యరు ఫిడిలు ఈశ్వరయ్యరు మృదంగం పాటకచేరీ జరుగును.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 4:

వేరుసెనగ: (531 పౌ. బాం 1 కి ఎక్సుపోర్టు గిడ్డంగులు) ప్రాంతరకం పెషిలెవర్సు ఏకరా ఆఫీసువెల 75-0-0 76 0-0 వేరుసెనగపూవె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కుచేరకం 168-0-0 ఎక్సుపెల్లర్ పేర్సు టాక్సుతో వగా 167 170/- పెంకాయపూవె 38 పౌనుగలదన్న 1 కి 18-8-3 కొబ్బరి కాయలు (పిలోపు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: అముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 11 వ రకం 204-0-0.

చక్కెర: కాన్పురు 46 0-9. 49-2-9 బంగారు, వెండి: వరసను 1 కి (బిల్లరదర) 51-0 0 పెట్టాబంగారు తులం 74-4-0: వీసువెండి తులము 100 కి (రెడి) 131-0-0 తులంవెండి 1 కి 1-5-0.

సేల్సుటాక్సు ప్రత్యేకం.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూలై 3:

న్యూయార్కు ప్రత్తి: జూలై 22-08/22-08 అక్టోబరు 21 45/21.45: డిశెంబరు 21-27 21-27 జనవరి 21-20/21 20 మార్చి 21-15/21-17 మే 20 94/20-96 స్పిన్నింగ్ హోరు 22-46

జూలై	(గరిష్టధర)	22-17
	(కనిష్టధర)	22-00

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం పెం	21 40
నేటి ముగింపు పెం	21 45

మధురస్మృతి



రవిభూషణశర్మ

పురాణం రామకృష్ణశాస్త్రి పుత్రుడు, (త్యాగరాయనగరం,) పురాణం నాగభూషణంగారి మనుమడు 1944 వ సం॥ జూలై 7 వ తేదీన మమ్ము వదిలి చనినాడు. ఆ ప్రేమమూర్తి మధుర స్మృతిని.

టెండరు నోటీసు

బెజవాడ మునిసిపాలిటీ

మరమ్మతు వగైరాల (మెయింటినెన్సు) టెండర్లు కోరబడుచున్నవి అంచనా మొత్తము రమారమి రు 51,300. మిగతా వివరములు, టెండరుఫారములు రు 4/- చెల్లించిన మునిసిపలు ఇంజనీరు వద్ద బడియవచ్చును. టెండర్లు తీసుకొనుటకు కడపటి తేది 17-7-44

కమీషనరు.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బిల్లవ్యాధికి

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, No, 7 Thambu Chetty Street, G.T, Madras.